# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి, హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 174, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 01 - సెప్టెంబర్ - 2024


## అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ.. కీలక సమావేశాల్లో పాల్గొనున్న కాంగ్రెస్ నేత

ఢిల్లీ : కాంగ్రెస్ అధినేత అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. వాషింగ్టన్ డీసీ, డల్లాస్‌లలో జరిగే పలు ముఖ్య సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో టెక్సాస్ విశ్వవి ద్యాలయం లో ఒక కార్యక్రమం జరుగనున్నది. రాహుల్ పర్యటనపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ శామ్ పిట్రోడా తెలిపారు.


2

## మహిళల పై నేరాల కేసుల్లో సత్వరమే న్యాయం జరగాలి : ప్రధాని మోడీ

సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తోంది

ప్రధానంగా 2019లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసింది

ఢిల్లీ: దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన కేసుల్లో


2

## విజయవాడలో భారీ వర్షాలు.. వారికి ఐదు లక్షల పరిహారం ప్రకటించిన చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి

శనివారం ఉదయం కొండచరియలు విరిగిపడ్డాయి

మృతి చెందిన వారిని మేఘన, అన్నపూర్ణ, లక్ష్మీలుగా గుర్తించారు


2

# జూనియర్ కి ఆమెతో చెక్?... బాబు లేటెస్ట్ డెసిషన్ అదిరిపోలా !



పోటీకి తెస్తే కచ్చితంగా లెక్క సరిపోతుందని తగిన చెక్ పడుతుంది

ఈ రోజుకు రాజకీయాల్లోకి రాకపోయినా రేపటి నాడు వచ్చే అవకాశాలు ఉండవచ్చు

జూనియర్ కళ్యాణ్ రామ్ టీడీపీకి దూరంగా ఉంటున్నారు

తెలంగాణాలో పార్టీ అభివృద్ధి చెందుతుందని కూడా చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు

నందమూరి సుహాసినికి రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలని బాబు ఆలోచిస్తున్నారు

అమరావతి : టీడీపీ కూటమిగా ఏపీలో అధికారం లోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పటిష్ఠంగా ఉంది. అయితే చంద్రబాబు చూసేది వర్తమానాన్ని కాదు, భవిష్యత్తును. రానున్న మరో ఇరవై ఏళ్ల దాకా టీడీపీ నాయకత్వానికి ఎలాంటి సవాళ్లు లేకుండా ఆయన ఇప్పటి నుంచే తగిన వ్యూహాలను రచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో మిగతా..2లో


2

## పవర్ ప్లాంట్ ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం

రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్న భట్టివిక్రమార్క

సింగరేణి-జెన్‌కో కలిసి పవర్ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని వెల్లడి

త్వరలో పవర్ ప్రాజెక్టుకు టెండర్లు పిలుస్తామన్న భట్టివిక్రమార్క

హైదరాబాద్ : రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి మిగతా..2లో

## జగన్ బాటలోనే చంద్రబాబు : వైఎస్ షర్మిల విమర్శలు


2

- వైద్య, విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడంపై షర్మిల ఫైర్
- ఆనాడు మాజీ సీఎం జగన్ ఇదే పనిచేసి పెద్ద తప్పు చేశాడంటూ ట్వీట్
- ఇది పక్కా ప్రతీకార చర్య అంటూ ఆగ్రహం
- ఎన్టీఆర్, వైఎస్ఆర్ ఇద్దరు కూడా ఉమ్మడి ఏపీ అభివృద్ధికి పాటుపడ్డారని వెల్లడి
- వారికి నీచ రాజకీయాలను ఆపాదించడం సమంజసం కాదని హితవు

అమరావతి : వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు మిగతా..2లో

## ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకుని భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష


2

- బంగాళాఖాతంలో వాయుగుండం
- ఏపీలో విస్తారంగా వర్షాలు
- ఓర్వకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం రద్దు
- అమరావతి నుంచి ఉన్నతాధికారులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

అమరావతి: పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ అర్ధరాత్రి కళింగపట్నం వద్ద తీరాన్ని దాటనుంది. వాయుగుండం ప్రభావంతో మిగతా..2లో

# స్టే తెచ్చుకునే లోపే కూల్చివేతలు... వణికిస్తున్న హైడ్రా!



2లో

### తన, పర బేధం లేకుండా ఎంతటి వారివైనా సరే కూల్చుడే...

- తన, పర బేధం లేకుండా ఎంతటి వారివైనా సరే కూల్చుడే
- సీఎం సోదరుడి నివాసాన్ని కూడా కూల్చివేశారు
- హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ అక్రమ కూల్చివేతలు
- అక్రమ నిర్మాణాల ప్రదేశంలోకి ఇతరులను ఎవరిని అనుమతించకుండా భారీ బందోబస్తు ఏర్పాటు
- హైడ్రా కూల్చివేతలతో బడా బాబులకే కాదు సామాన్య ప్రజలు కూడా ఇబ్బంది

హైదరాబాద్ : హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతలపర్వం కొనసాగుతుంది. ప్రస్తుతం భాగ్యనగర్ వాసులను హైడ్రా వణికిస్తోంది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ అక్రమ కూల్చివేతల పరంపరను కొనసాగిస్తోంది. హైదరాబాద్ నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నేలమట్టం చేస్తున్నారు. తన, పర బేధం లేకుండా ఎంతటి వారివైనా సరే కూల్చుడే అని తేల్చిచెప్తున్నారు. ఏకంగా సీఎం సోదరుడి నివాసాన్ని కూడా కూల్చివేశారు.

ఇక హైడ్రా చర్యల పైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ హైడ్రా వ్యవస్థ కొద్దిరోజులు హడావిడి చేసి ఊరుకునే వ్యవస్థ కాదని ఎవరైనా ఆక్రమణలకు పాల్పడాలంటే భయపడేలా చేస్తాం

### గగన్ పహాడ్ ప్రాంతంలో కూల్చి వేతలు

మొన్న నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ నిన్న రాంనగర్, గగన్ పహాడ్ లో హైడ్రా అధికారులు అక్రమ కట్ట డాలను నేలమట్టం చేస్తు న్నారు. శనివారం తెల్లవారు జాము నుండి మిగతా..2లో

## తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు.. ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



- అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది
- ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది

హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది.

# విద్యార్థులు లేరంటూ 1,864 స్కూళ్లను మూసేసే కుట్ర..

### ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్థం చేసింది

- ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదు
- టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి
- సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోంది
- నాణ్యమైన విద్యను అందిచేందుకు దాదాపు రూ. 7,289 కోట్ల రూపాయలను కేటాయించాం
- ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని కేటీఆర్


వివరాలు 2లో..

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యా ర్థులను చదువుకు దూరం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గి పోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసి వేయటమేమిటనీ ప్రశ్నించారు.

## వైసీపీ చీఫ్ జగన్‌కు నోటీసులు ఇచ్చారనే ప్రచారంపై స్పందించిన హైడ్రా కమిషనర్



- సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారం జరుగుతోందన్న రంగనాథ్
- పటాన్‌చెరులో పర్యటించిన హైడ్రా కమిషనర్
- తూములను బంద్ చేసి మరీ అపార్ట్‌మెంట్లను నిర్మించారని వెల్లడి
- ఈర్ల చెరువు, అప్పా చెరువుల్లోని అక్రమ నిర్మాణాల కూల్చివేత
- బీజేపీ కార్పోరేటర్ షెడ్డును కూల్చేసిన అధికారులు

2లో

# అంతర్గత శత్రువులను కనిపెట్టలేక పోయావా జగన్..!

తాజాగా రాజ్యసభకు రాజీనామా చేసిన మోపిదేవి వెంకటరమణ

అంతర్గత శత్రువులుగా మారడం అనేది ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న పరిణామం

ఎందుకు ఇలా చేసింది అనేది ఆలోచించుకుంటే అది వారికి మేలు చేసి ఉండేది

అనేక సమీకరణలు, అనేక లెక్కలు వేసుకుని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మార్పులకు శ్రీకారం చుట్టారు

అమరావతి : వైసీపీలో కొందరు నాయ కులు జగన్ పై పగబెట్టినట్టు వ్యవ హరిస్తున్నారు. ఈ విషయాన్ని తాజాగా రాజ్యసభకు రాజీనామా చేసిన మోపిదేవి వెంకటరమణ చెప్పుకొచ్చారు. తనకు సీటు ఇవ్వనప్పుడే తను పార్టీకి రాజీ నామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నానని ఆయన వ్యాఖ్యా నించారు. అంటే అసెంబ్లీ ఎన్నికల సమ యం లోనే చాలామంది నాయకులు పార్టీని వీ డా ల ని నిర్ణయిం చుకున్నారు అనేది ఈయన మాటలను బట్టి తెలుస్తోంది. బహుశా ఇది కూడా మిగతా..2లో

మిగిలిన నియోజకవర్గాలపై పార్టీ అంతర్మథనం చేస్తోంది



# అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ.. కీలక సమావేశాల్లో పాల్గొనున్న కాంగ్రెస్ నేత

మొదటి పేజి తరువాయి

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా నియామకమయ్యాక రాహుల్ అమెరికాకు వెళ్లడం ఇదే తొలిసారి. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అయినప్పటి నుంచి ఆయనతో మాట్లాడాలని ఎన్నారైలు, దౌత్యవేత్తలు, వ్యాపార ప్రముఖులు, అంతర్జాతీయ మీడియా నుంచి చాలా అభ్యర్థనలు వచ్చాయని పిట్రోడా పేర్కొన్నారు. సెప్టెంబర్ 8న డల్లాస్‌లో, సెప్టెంబర్ 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో ఉంటారని తెలిపారు. డల్లాస్‌లో టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులతో, విద్యా సంఘం ప్రతినిధులతో కలిసి సంభాషించనున్నట్లు తెలిపారు. అలాగే, పలువురు సాంకేతిక నిపుణులను కలువనున్నట్లు తెలిపారు. రెండోరోజు వాషింగ్టన్ డీసీకి వెళ్తారని చెప్పారు. అక్కడ థింక్ ట్యాంక్స్, నేషనల్ ప్రెస్ క్లబ్‌తో పాటు పలువురితో సంభాషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన చాలా విజయవంతమవుతుందని భావిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. ప్రస్తుతం రాయ్ బరేలీ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గతంలో ఆయన తల్లి సోనియా ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే. గత పార్ల మెంట్ ఎన్నికల్లో రాయ్ బరేలీతో పాటు కేరళ వయనాడ్‌లోని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల్లో ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయ నున్నారు. రాహుల్ గాంధీ తొలిసారిగా 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి గెలిచి లోక్‌సభకు వెళ్లారు.

# మహిళల పై నేరాల కేసుల్లో సత్వరమే న్యాయం జరగాలి : ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

సత్వరమే న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తోందని అన్నారు. తాజాగా ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభం అయింది. ఈ సదస్సు కి ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయ వ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రత పై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠిన మైనటువంటి చట్టాలు ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా 2019లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసిందని ప్రధాని మోడీ వెల్లడించారు. అత్యంత వేగంగా మహిళల కేసులు పరిష్కారం చేయడం కోసమే ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసినట్టు గుర్తించారు ప్రధాని మోడీ.

# విజయవాడలో భారీ వర్షాలు.. వారికి ఐదు లక్షల పరిహారం ప్రకటించిన చంద్రబాబు

అమరావతి : భారీ వర్షాలు ఏపీని కుదిపేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీరాన్ని తాకకముందే ఆంధ్రప్రదేశ్ పై తీవ్ర ప్రభావం చూపుతుంది తుఫాన్. ముఖ్యంగా కృష్ణాజిల్లా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరంపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇక ఈ భారీ వర్షాల కారణంగా విజయవాడ మొగల్రాజపురం సున్నపు బట్టి సెంటర్ వద్ద శనివారం ఉదయం కొండచరియలు విరిగిపడ్డాయి . తాజాగా ఈ ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు పెరిగింది. ఈ ఘటనలో మరి కొంతమంది శిధిలాల కింద చిక్కుకున్నారనే ప్రచారం కూడాతుంది. ఇక మృతి చెందిన వారిని మేఘన, అన్నపూర్ణ, లక్ష్మీలుగా గుర్తించారు జరుగు. మరో వ్యక్తి పేరు తెలియ రాలేదు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొండచెరియలు విరిగిపడ్డ సమీపంలోని ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. ఇక ఈ ఘటనలో మృతి చెందినవారి కుటుంబాలకు 5 లక్షల పరిహారాన్ని ప్రకటించింది ప్రభుత్వం.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డితో చర్చించామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఈ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చామన్నారు. ఆయన రామగుండంలో 'బి పవర్ హౌస్'ను సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... కొద్ది రోజుల్లోనే పవర్ ప్రాజెక్టుపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి – జెన్‌కో జాయింట్‌గా పవర్ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామన్నారు. అందరి కోరిక మేరకు 'బి పవర్ హౌస్' ప్రాజెక్టును ముందుకు తీసుకువెళతామన్నారు. త్వరలో పవర్ ప్రాజెక్టుకు టెండర్లు పిలుస్తామన్నారు. భూసేకరణ కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించామన్నారు. ఇక్కడ పవర్ ప్రాజెక్టును విస్తరించాలని స్థానిక మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇక్కడి జెన్ కో ప్లాంట్‌తో ప్రజలకు విడదీయరాని బంధం ఉందన్నారు. సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గం పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# జగన్ బాటలోనే చంద్రబాబు వైఎస్ షర్మిల విమర్శలు

మొదటి పేజి తరువాయి

పెద్ద తప్పు చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో నడుస్తున్నారు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూటమి ప్రభుత్వం తీరును ఆమె తప్పుబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు, ఆసుపత్రులకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్ఆర్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేశారని షర్మిల గుర్తు చేశారు. వారిని రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే... నీచ రాజకీయాలు ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని స్పష్టం చేశారు. తెలుగు వారి గుండెల్లో వైఎస్ఆర్ స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందని... వైసీపీ మీద ఉన్న కోపాన్ని ఆయన మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైసీపీలో వైఎస్ఆర్ లేడని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అని షర్మిల విమర్శించారు.

# ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకుని భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి, కృష్ణా, తమ్మిలేరు, గోస్తనీ, ఏలేరు, వంశధార, శబరి, వరాహ, శారద, సువర్ణముఖి నదుల్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. బ్యారేజీలు, రిజర్వాయర్ల నుంచి అధికారులు నీటిని విడుదల చేయనున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకున్నారు. ఓర్వకల్లులో ఆయన ఇవాళ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. వర్షాల కారణంగా చంద్రబాబు అమరావతి నుంచి సమీక్ష చేపట్టారు. దాంతో ఓర్వకల్లులో సీఎం పాల్గొనే పింఛన్ల పంపిణీ కార్యక్రమం రద్దు చేశారు. కాగా, ఏపీలో భారీ వర్షాల నేపథ్యంలో, పలు శాఖల అధికారులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ చేపట్టారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఏపీలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండడం వల్ల ప్రజల ఇబ్బందులు తగ్గించవచ్చని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ చెరువుల పరిస్థితిని పరిశీలించాలని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పట్టణాల్లో రోడ్లపైకి నేరు చేరి ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని, పరిస్థితులకు అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. వర్షాల కారణంగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని... ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దని అధికార యంత్రాంగానికి స్పష్టం చేశారు. భారీ వర్షాలపై ప్రజలకు ఫోన్ల ద్వారా అలర్ట్ సందేశాలు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆదుకుంటుందన్న భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా, తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా చూడడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలుషిత ఆహారం ఘటన చోటుచేసుకుందని, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. కలుషిత ఆహారం ఘటనకు గల కారణాలపై విచారణ జరపాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థంగా పనిచేయాలని నిర్దేశించారు. జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలని తెలిపారు.

# జూనియర్ కి ఆమెతో చెక్?... బాబు లేటెస్ట్ డెసిషన్ అదిరిపోలా !

మొదటి పేజి తరువాయి



నారా లోకేష్ భావి వారసుడిగా ఉన్నారు. ఆయనకు పోటీగా వచ్చే వారు ఎవరూ అంటే సమకాలీనుడు అయిన జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే. జూనియర్ ఈ రోజుకు రాజకీయాల్లోకి రాకపోయినా రేపటి నాడు వచ్చే అవకాశాలు ఉండవచ్చు. అందుకే ఆయన కుటుంబం నుంచి మరొకరిని పోటీకి తెస్తే కచ్చితంగా లెక్క సరిపోతుందని తగిన చెక్ పడుతుందని చంద్రబాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. నందమూరి హరికృష్ణకు జూనియర్ తో పాటు కళ్యాణ్ రామ్, ఏకైక కుమార్తె సుహాసిని ఉన్నారు. జూనియర్ కళ్యాణ్ రామ్ టీడీపీకి దూరంగా ఉంటున్నారు. జూనియర్ అయితే రాజకీయాలతో సంబంధం లేదన్నట్లుగా ఉన్నారు. ఆయన సినిమాలు ఆయన చేసుకుంటున్నారు. ఇక కళ్యాణ్ రామ్ కూడా తమ్ముడితోనే ఉంటున్నారు. ఈ ఇద్దరూ కూడా ఒక్కటిగా ఉంటూ వస్తున్నారు. దీంతో నందమూరి సుహాసినికి చాన్స్ ఇస్తే హరికృష్ణ కుటుంబానికి న్యాయం చేసినట్లు అవుతుందని అంతే కాదు తెలంగాణాలో పార్టీ అభివృద్ధి చెందుతుందని కూడా చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు అని అంటున్నారు. నందమూరి సుహాసినికి రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలని బాబు ఆలోచిస్తున్నారు అన్నది ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. ఆమె చంద్రబాబుకు విధేయురాలిగా ఉంటూ తెలంగాణాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆమె 2018 ఎన్నికల్లో కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. అయినా పార్టీని విడవకుండా ఉంటున్నారు. దాంతో ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఆమెను రాజ్యసభకు పంపించడం ద్వారా జూనియర్ కి చెక్ పెట్టడంతో పాటు తెలంగాణాలో పార్టీని డెవలప్ చేయవచ్చు అని కూడా బాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే నందమూరి కుటుంబంలో బాలయ్య ఒక్కరు మాత్రమే టీడీపీకి సంబంధించి చురుకుగా ఉన్నారు. ఆ తరువాత తరంలో ఎవరూ లేరు. దాంతో సుహాసినిని తీసుకుని రావడం ద్వారా నందమూరి నారా కుటుంబాలు రెండూ ఫ్యూచర్ లో మరింతంగా కలసి ముందుకు సాగేలా టీడీపీ లెగసీని పది కాలాల పాటు కాపాడేలా చూడాలన్నదే బాబు ఆలోచన అని అంటున్నారు. %ూశ్రీంశీ =ఋఎ% – టీ.కాంగ్రెస్ కొత్త ఇన్ ఛార్జ్, పీసీసీ చీఫ్ పై కీలక అప్ డేట్! ఇక వైసీపీ రాజ్యసభ ఎంపీలు ఇద్దరు రాజీనామాలు చేయడం వల్ల రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీల కోసం ఎంతో మంది ఆశావహులు సిద్ధంగా ఉన్నారు. దాంతో ఈ జాబితా కొండవీటి చాంతాడు మాదిరిగా పెరిగిపోతోంది. ఎవరికి ఇచ్చినా మరొకరికి రొకరిఅది నిరాశగా మారుతుంది. దాంతో తెలివిగా ఆలోచించిన చంద్రబాబు నందమూరి కుటుంబానికి ప్రయారిటీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారని అంటున్నారు. మొత్తానికి చూస్తే జూనియర్ ని టార్గెట్ చేసేలా సుహాసినిని ఎంపిక చేశారు అని అంటున్నారు.

# స్టే తెచ్చుకునే లోపే కూల్చివేతలు... వణికిస్తున్న హైడ్రా!

మొదటి పేజి తరువాయి

అప్పాచెరువు ఎఫ్టీఎల్ పరిధిని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాల ప్రదేశంలోకి ఇతరులను ఎవరిని అనుమతించకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**అక్రమ కట్టడాలను నేలమట్టం చేస్తున్న హైడ్రా**

అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న హైడ్రా అధికారులు అప్పా చెరువు మొత్తం విస్తీర్ణం 34 ఎకరాలు అయితే ఇందులో మూడు ఎకరాలు కబ్జా చేసి గోడౌన్లను నిర్మించినట్టు గుర్తించారు. మొత్తం 15 ఎకరాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని నిర్మాణదారులను హెచ్చరించినప్పటికీ వారు



స్పందించకపోవడంతో రంగంలోకి దిగిన హైడ్రా మొత్తం 15 ఎకరాలలో నిర్మించిన కట్టడాలను నేలమట్టం చేస్తుంది.

**ఎవరైనా ఆక్రమణలకు పాల్పడాలంటే భయపడేలా చేస్తాం**

అయితే హైడ్రా కూల్చివేతలతో బడా బాబులకే కాదు సామాన్య ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇక హైడ్రా చర్యల పైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ హైడ్రా వ్యవస్థ కొద్దిరోజులు హడావిడి చేసి ఊరుకునే వ్యవస్థ కాదని ఎవరైనా ఆక్రమణలకు పాల్పడాలంటే భయపడేలా చేస్తామని పేర్కొన్నారు.

కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేలోగా వాటిని నేలమట్టం చేస్తాం

కొంతమంది అక్రమ నిర్మాణాలకు అధికారిక అనుమతులు ముసుగు తొడుగుతున్నారని తెలిపిన రంగనాథ్ వారి కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేలోగా వాటిని నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. ఎఫ్టీఎల్ పరిధిలోని ప్రతి అపార్ట్మెంట్ కూల్చాలని తమ ఉద్దేశం కాదని, ముఖ్యంగా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న నిర్మాణాలను మాత్రమే నిలవడం చేస్తున్నామని హైదరాబాద్ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సమావేశంలో ఏవి రంగనాథ్ తెలిపారు.

# విద్యార్థులు లేరంటూ 1,864 స్కూళ్లను మూసేసే కుట్ర..

మొదటి పేజి తరువాయి

విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు గా 1,864 స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కేటీఆర్ పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావిస్తుండటం సిగ్గు చేటన్నారు. 2024లో ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్థం చేసిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు.

**25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..**

ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం, టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో, సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు.

నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత

గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విషాహారం, భద్రత లేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని కేటీఆర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని కేటీఆర్ విమర్శించారు.

మౌలిక వసతుల కల్పనకు రూ. 7,289 కోట్ఉల కేటాయించాం..

కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా భోదన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా మన ఊరు– మన బడి పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యను అందిచేందుకు దాదాపు రూ. 7,289 కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ ద్వారా కూడా పాఠశాలకు పక్కా బిల్డింగ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాపౌట్స్‌ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు.

పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది..

కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గి పోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటనీ ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కోవటం రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని కేటీఆర్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.

విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి..

అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ ముఖ్యమంత్రికి తెలుసా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ సీఎంకు రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై సోయి ఉందా అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**విద్యారంగ సమస్యలపై ఆందోళనలు చేపడుతాం..**

ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలపై దృష్టి సారించకపోతే బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తామంటే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రభుత్వం అందించే విద్య పైనే ఆధారపడిన నిరుపేద లక్షలాది విద్యార్థుల తల్లితండ్రులకు అన్యాయం చేస్తామంటే వారే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ అన్నారు.

# అంతర్గత శత్రువులను కనిపెట్టలేక పోయావా జగన్..!

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో ఓటమికి దోహదపడి ఉంటుందనేది ఇప్పుడు వైసీపీ నాయకులు వేస్తున్న అంచనా. ఎందుకంటే శత్రువును కనిపెట్టడం ఈజీనే. అయితే అది ప్రత్యర్థి పార్టీలో ఉంటే మాత్రమే సాధ్యమవుతుంది. కానీ స్వపక్షంలోనే ఉండి అంతర్గత శత్రువులుగా మారిన వ్యక్తులను గుర్తించ టం అనేది సాధ్యమయ్యే పని కాదు. ఈ విషయాన్ని రాజకీయ నాయకులే కాదు పార్టీలు కూడా గుర్తించటం చాలా కష్టంగా ఉంటుంది. పార్టీలో చాలా సౌమ్యంగా ఉంటూ పార్టీ అధినాయకులకు మేలు చేస్తున్నట్టుగా నటించే నాయకులు తమ కోరికలు తీరకపోవడంతో డిమాండ్లు నెరవేరకపోవడంతో అంతర్గత శత్రువులుగా మారడం అనేది ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న పరిణామం. ఇదే వైసీపీలో కూడా జరిగినట్టు తాజాగా పార్టీ అంచనా వేస్తోంది. టికెట్లు రాని లేదా మార్పులు జరిగిన 85 నియోజకవర్గాల్లో కూడా ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవకపోవడం ఇప్పుడు దీనికి దన్నుగా మారింది. ఎందుకంటే అనేక సమీకరణలు, అనేక లెక్కలు వేసుకుని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మార్పులకు శ్రీకారం చుట్టారు. అయితే ఈ మార్పులను కొందరు జీర్ణించుకోలేకపోయారు. ఇది సహజం. కానీ పార్టీ ఎందుకు ఇలా చేసింది అనేది ఆలోచించుకుంటే అది వారికి మేలు చేసి ఉండేది. పార్టీకి కూడా మేలు జరిగేది. కానీ, అలా కాకుండా పగబట్టినట్టు వ్యవహరించి అంతర్గత శత్రువులుగా మారి తమ వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీని బలి చేశారు అనేది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఒక్క మోపిదేవి వెంకటరమణ ఈ విషయంలో బయటపడినా ఇప్పుడు మిగిలిన నియోజకవర్గాలపై పార్టీ అంతర్మథనం చేస్తోంది. ఉదాహరణకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మద్దాలి గిరి సైలెంట్ గా ఉండిపోవడం, చిలకలూరిపేటలో పార్టీ తరఫున ముందు టికెట్ తెచ్చుకుని తర్వాత టికెట్టు పోగొట్టుకున్న నాయకుడు శత్రువుగా మారడం, పత్తిపాడులోనూ అంతర్గత కుమ్ములాటలు ఇట్లా అనేక చోట్ల జరిగిన నాయకుల అంతర్గత శత్రుత్వంతో పార్టీ భారీగా దెబ్బతింది అనేది ఇప్పుడు వేస్తున్న ప్రధాన అంచనా. ఇప్పుడు దీన్ని సరిదిద్దే ప్రయత్నం చేసినా నాయకులు ఎంతవరకు మారతారు? ఎంతమంది జగన్‌తో నడిచి ముందుకు సాగుతారు అనేది చూడాలి.

# వైసీపీ చీఫ్ జగన్‌కు నోటీసులు ఇచ్చారనే ప్రచారంపై స్పందించిన హైడ్రా కమిషనర్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు నోటీసులు ఇచ్చారని జరుగుతున్న ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. నోటీసులు ఇవ్వలేదని, సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారం సాగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని లోటస్ పాండ్ చెరువు శిఖంలో ఇంటిని నిర్మించినట్లు ఆరోపణలు రావడంతో నోటీసులు ఇచ్చినట్లు ప్రచారం సాగింది. దీనిపై రంగనాథ్ వివరణ ఇచ్చారు. రంగనాథ్ శనివారం ఉదయం పటాన్‌చెరులో పర్యటించారు. అధికారులతో కలిసి స్థానిక సాకి చెరువును పరిశీలించారు. కబ్జాకు గురైన ప్రాంతం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ చెరువులో ఇప్పటికే 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. చెరువు తూములను బంద్ చేసి మరీ నిర్మించిన ఆపార్ట్‌మెంట్లు కూడా ఉన్నాయన్నారు. ఇన్‌కోర్ సంస్థ తూములను బంద్ చేసి అపార్టుమెంట్ కట్టినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ అపార్ట్‌మెంట్‌ను కూడా రంగనాథ్ పరిశీలించారు.

మదీనగూడలో కూల్చివేతలు

మదీనగూడలోని వైశాలి నగర్‌లో గల ఈర్ల చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన మూడు నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. గగన్ పహాడ్‌లోని అప్పా చెరువులో కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని ఆక్రమించి నిర్మించిన షెడ్లను, ఇతర నిర్మాణాలను కూల్చివేసింది. బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి చెందిన షెడ్డును కూడా కూల్చివేసింది. వాస్తవానికి అప్పా చెరువు 34 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, కానీ దశాబ్దాలుగా అక్రమ నిర్మాణలు జరగడంతో ఈ చెరువు ఇప్పుడు 10 నుంచి 12 ఎకరాలకు తగ్గిపోయిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. చెరువును ఆక్రమించి నిర్మాణాలు జరగడంతో 2020 అక్టోబర్‌లో వచ్చిన వరదల కారణంగా గణనీయ ఆస్తి నష్టం జరిగిందన్నారు.

# తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు.. ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ పై దృష్టి పెట్టాలి

## ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులు కృష్ణం నాయుడు డిమాండ్







విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): విశాఖ స్టీల్ ప్లాంట్ పై దృష్టి పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి,ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులు కృష్ణం నాయుడు తెలియపరిచారు విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రత్యక్షంగా 32 వేల మంది, ఉద్యోగస్తులుగా, మెయింటినేషన్ పోస్టులుగా, లక్ష 15 వేల మంది, ఈ కంపెనీలో ఉపాధి పొందుతున్నారు, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాట ఫలితంగా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ పరిస్థితి ఈరోజు, కింద స్థాయికి, దిగజారడం చాలా ఆందోళనకరంగా ఉంది, దేశ ప్రపంచంలోనే, నెంబర్ వన్ గా ఉన్న, పరిశ్రమ, ముడి సరుకు ఉత్పత్తి, రోజుకు, 25 వేల టన్నులు, ఉత్పత్తి జరిగేది, కానీ ఈరోజు పరిస్థితి, రోజుకు సగటు ఉత్పత్తి, పదివేలుకు, దిగజారడం చాలా విడ్డూరంగా ఉందని, ఒక కార్మికుడిగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద, ఒత్తిడి తీసుకువచ్చి, ముడుసరుకు ఉత్పత్తి అయ్యే, సామర్థ్యం పెంచి, పరిశ్రమ నష్టాల బారిన పడకుండా, సొంత గనులు కేటాయించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణం నాయుడు వ్యక్తం చేశారు.

## ఒకటో తారీకు ఆదివారం కావడంతో

# టటటటటటటట

## 87వ వార్డ్ లో పెన్షన్ పంపిణిలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):గాజువాక నియోజకవర్గం. 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి గ్రామంలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఒక్క రోజులోనే పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31వ తారీకున పంపిణీ చేయాలని,గత ప్రభుత్వంలా కాకుండా అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, జనసేన అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కళ్ళేపల్లి శ్రీనివాస్ వర్మ, జాన్ రమేష్, ఇందిరా ప్రియదర్శిని, సూరిబాబు, కళ్యాణ్ చక్రవర్తి, కర్రి కృష్ణ, బొండా మహేష్, బొండా అప్పలనాయుడు,సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు, మహిళలు,కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్ స్టాప్ నిర్మించండి మహాప్రభో అంటున్న ప్రయాణికులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో ఫార్మాఇండస్ట్రీ. మైలాన్ కంపెనీ.వారు బస్ స్టాప్ ను పరవాడ ఎమ్మార్ ఆఫీస్ పరిధిలో గాజువాక వెళ్లే రహదారిలో రోడ్డు పక్క నిర్మించారు ప్రయాణికులు లేని చోట బస్ స్టాప్ ఎందుకు అని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు ఈ నిర్మించిన బస్టాప్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్మిస్తే విద్యార్థులు ఎంతో ఆనందపడతారు కానీ ఎందుకు పనికిరానిచోట నిర్మించిన బస్టాప్ చుట్టూ పిచ్చి మొక్కలతో వికసించిపోయింది కనీసం ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదు కొంతమంది ప్రయాణికులు కూడా ఇక్కడ బస్ స్టాప్ ఉందని తెలీదు కనీసం ఫార్మా ఇండస్ట్రీ వాళ్లు కూడా పట్టించుకోలేదు పైన నిర్మించిన బోర్డు పెయింట్ కూడా పోయింది ఇది ఇలా ఉండగా అవసరం ఉన్నచోట బస్సుషెల్టర్ నిర్మించలేదు అవసరం లేని చోట నిర్మించారు విద్యార్థులు కాలేజీ స్టూడెంట్స్ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతూ అవస్థలు గురవుతున్నారు పరవాడ గ్రామంలో బస్ స్టాప్ ఎందుకు పనికి రాకుండా పోయింది అలా అని సబ్ స్టేషన్ లో పరిధిలో కనీసం బస్ స్టాప్ లేదు ప్రయాణికులు విద్యార్థి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇంతే కాకుండా ఎండ, వానాకాలంలో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్ర ధానంగా టాయిలెట్ల సౌకర్యం లేక విద్యార్థులు మహిళా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు కాలేజీ స్టూడెంట్స్ ఎండలోనే నిరీక్షించాల్సి వస్తోంది. కనీసం అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించట్లేదు గత ప్రభుత్వంలో ఇలాగే ఉంది అలా అని ప్రభుత్వం మారిందని ప్రజలందరూ ఆనంద భాష చేశారు కనీసం ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు పెందుర్తి ఎమ్మెల్యే ఈ సమస్యపై ముఖ్యంగా దిష్టి పెట్టాలని మహిళలు విద్యార్థులు విన్నపించుకుంటున్న పరవాడ మేజర్ పంచాయతీ పరిధిలో బస్ స్టాప్ ఉండాలి కానీ ఎక్కడ బస్ స్టాప్ లేకపోయిందని గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం రోడ్డుపైనే నిలబడిన సరే ఆపకుండా వెళ్ళిపోతున్నారు ఎందుకు ఆపాట లేదని నిలదీస్తే ఈ సర్కిల్లో స్టాప్ లేదు అని ఆర్టీసీ డ్రైవర్ వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రయాణికులు స్టూడెంట్స్ బస్సు ఆపకపోవడంతో లేటుగా వెళ్లడం . చాలా ఇబ్బందులు పడుతున్నాం ఆమోదం వ్యక్తం చేస్తున్నారు నిత్యం వందలాది మంది ప్రయాణికుల తో వివిధ పను ల మీద ప్రభు త్వ కార్యాలయాలకు వచ్చే వారు స్కూలుకి వెళ్లేవారు కాలేజీలకు వెళ్లేవారు ఎక్కడికైనా ప్రయాణం బయలుదేరే అనేవారు ఈ సబ్ స్టేషన్ సెంటర్ లో బస్స్టాప్ లేక కి ట కిట లాడు తు ఉన్నారు . ప్రధా నంగా విద్యార్థి పిల్లలకు ఈ ప్రాం తంలో మరుగుదొడ్డి సౌకర్యం లేక బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులు, బ స్సు దిగిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళ ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం. ఇప్పటికైనా నాయకులు స్పందించి పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్ స్టాప్ నిర్మించాలని కోరుతున్నారు.

# హద్దులు దాటిపోతున్న జగనన్న కాలనీ వాసులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ గ్రామం ఎమ్మార్వో ఆఫీస్ సర్వే నెంబర్ 11 పరిధి నుంచి సర్వే నెంబరు 1 సర్విజ్ఞ స్కూల్ పరిసరాల్లో వెన్నెల పాలెం సర్కిల్ ఉన్న జగనన్న హౌసింగ్ కాలనీ అక్రమా ఖాళీగా ఉన్న ప్లేసులు బొంబోలెత్తిస్తు ఆక్రమించుకుంటూజగనన్న కాలనీవాసులు కొంతమంది షెడ్లు నిర్మిస్తున్నారు మరి కొంతమంది చుట్టూ మొక్కలు వేసి ఆ ప్లేస్ మాదేనంటూ హెచ్చరిస్తున్నారు ఇచ్చినటువంటి స్థలంలో కట్టుకొని మరి ఖాళీగా ఉన్న ప్లేసులను ఆక్రమించి ఇష్టసారంగా చెలరేగిపోతున్నారు అధికారులు ఏమాత్రం కూడా పట్టించుకోలేదు అని జగనన్న వాసులు ప్రజలు మాట్లాడారు అధికారుల్ని వివరణ అడగ్గా మాకు సంబంధం లేదంటూ ముక్కు సూటిగా చెప్తున్నారు హౌసింగ్ నిర్మాణం అధికారులు దీనిపై ఎందుకు పట్టించుకోలేదని వివరణ అడగ్గా మాకు సంబంధం లేదు రెవెన్యూ వాళ్ళు చూసుకోవాలని చెప్తున్నారు అలా అని రెవెన్యూ వాళ్ళని అడిగితే సచివాలయం డిపార్ట్మెంట్ వాళ్లే జగనన్న కాలనీ చూస్తున్నారని రెవెన్యూ సిబ్బంది అధికారి తెలియపరిచారు సచివాలయం వివరణ అడిగిన గ్రామంలో ఉన్నటువంటి గ్రామ అధికారులు పట్టించుకోవాలని సచివాలయం సిబ్బంది తెలిపారు పరవాడ గ్రామ అధికారి మాత్రం పరవాడ గ్రామంలో బిజీ అయిపోతున్న గ్రామ అధికారి కనీసం గ్రామ సమస్యలు వైపు కన్నెత్తి చూడడు ఆయనకు కావాల్సింది ఈయనకు కుర్చీ దగ్గరికి వస్తుంది కాబట్టి అందుకే చూసి చూడనట్టు వ్యవహరింపు. మరి ఇటువైపు వెన్నెల పాలెం గ్రామ అధికారి మాత్రం ఇంత జరుగుతున్నా సరే ఏ మాత్రం లెక్క చేయకుండా గ్రామ అధికారి కుర్చీలోనే వ్యవహరింపు. వివరణ అడగ్గా మాకు కూడా సంబంధం లేదు మరి ఎవరికి సంబంధం అని అడిగా .గ్రామ ప్రజా ప్రతినిధి వాళ్లకు సంబంధం అని నిర్భయంగా చెప్పారు ఇందులో గ్రామ ప్రజా ప్రతినిధి ఏమైనా అవకాశం చూపిస్తున్నారా లేక ఏమైనా ముడుపుల ద్వారా అందుకొని గవర్నమెంట్ అధికారులందరినీ వెనక్కి నెట్టేస్తున్నారా అని ప్రజలు నిలదీస్తున్నారు అప్పట్లో జగనన్న ప్రభుత్వం ఉండగా పతి నిరుపేద ప్రజలకు ఇచ్చింది 72/::చదరపు గజాలు కట్టుకొని ఇచ్చారు ఇచ్చిందానికంటే దొరికిందే ఛాన్స్ అంటూ 100 నుంచి 150 గజాలు వరకు ఖాళీగా ఉన్న ప్లేసులు విచ్చలవిడిగా హవాలా చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే : సర్వే నెంబర్ 11 కొండ ప్రాంతం జగనన్న కాలనీ వాసులు ఖాళీగా ఉన్న స్థలం గురించి ఇష్టం వచ్చినట్టుగా దుర్భుషలు ఆడుకున్నారు ఈ మేరకు అధికారులకు తెలియపరిచిన కనీసం కన్నెత్తిన చూడలేదు ఒకపక్క జగనన్న కాలనీవాసులు రోడ్ల నిర్మాణం లేదని కాలవల్లేవని వ్యక్తం చేస్తుంటే మరోపక్క ఖాళీ ప్లేస్ ల గురించి కొట్లాట ఈ కాలనీ వాసులపై పూర్తి విచారణ చేసి ఆక్రిపైచేసుకున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఇచ్చిన దానికంటే ఎక్స్టెన్షన్ పెంచిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని జగనన్న కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు ఇలా అయితే మేము ఊరుకోమని అని అధికారులపై మండిపడుతున్నారు.




# జోరువానలో పింఛన్ల పంపిణీ చేసిన సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల సమ్మంగిపాలెం,జాలారిపేట ,దిబ్బపాలెం ,ముత్యాల మ్మపాలెం గ్రామాలలోజరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, ముత్యాలమ్మపాలెం గ్రామ సర్పంచ్ ,చింతకాయల సూజాత ముత్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పింఛన్ల పండుగ ఒకరోజు ముందే రావడంతో లబ్ధిదారుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుందని వ్యాఖ్యానించారు, సంక్షేమంలో అన్ని ప్రభుత్వాలకంటే ఎన్డీఏ కూటమి ముందుంటుందని అన్నారు. జోరువానలో సైతం ఆగకుండా,కూటమి నాయకులు తో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి , రవిదేవి , మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు , వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య , వార్డు మెంబరు లు అర్జిల్లి ప్రకాష,ఒలిశెట్టి పోల్లమ్మ ,కూటమి నాయకులు సమ్మంగి సోమేశ్వరరావు ,ఒలిశెట్టి అప్పలరాజు ,చింతకాయల ముత్యాలరావు ,అర్జిల్లి అప్పలరాజుసచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజుముందుగానే పెన్షన్ల పండుగ

# : ఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయం న్యూస్): కావలి నియోజకవర్గం లోజోరువర్షంలోసైతం తెల్లవారు జామునుండే పెన్షన్లపంపిణీ కార్యక్ర మంమొ దలైంది. కావలిపట్టణం 12వ వార్డు అరుంధతీ యవాడలోశనివారంజరిగిన పెన్షన్లపంపిణీ కార్యక్రమంలో కావలిఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. జోరు వర్షంలోసైతం లబ్ధిదారులఇంటికి వెళ్లిపెన్షన్లనుఅందజేశారు.. వర్షంలోకూడా పెన్షన్లుపంపిణీ చేస్తున్నఅధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మూడోసారిపెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.. ఒకటో తారీకు ఆదివారంకావడంతో, పెన్షన్ కోసంఎదురుచూపులు ఉండకూడదని ముందురోజే పెన్షన్లనుపంపిణీ చేస్తున్నామని, ఈసారి ఒకరోజు ముందేపండుగ వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు.. రాజు మంచివాడైతే రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపాలన్నతపన ఉన్నవ్యక్తి చంద్రబాబుని, అందుకే ప్రకృతి కూడాపులకిస్తూ, సహకరిస్తుందని తెలిపారు.. రామరాజ్యంలా చంద్రబాబుపాలనఉందన్నారు.. పెన్షన్లునూరుశాతం మొదటిరోజే పంపిణీచేయాలన్నచిత్తశుద్ధితో అధికారులు, సిబ్బందిపని చేస్తున్నారని కొనియాడారు.. పై కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సాయిరామ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండకిషోర్ బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీనియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులుగుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, వార్డు నాయకులు దావులూరి దేవ కుమార్, అక్కిలగుంట సూర్య ప్రకాష్, హరి నారపరెడ్డి, పోట్లూరి శ్రీనివాసులు, మందా రమేష్, బొమ్మా రమణయ్య, వంశీ, సింగయ్య, ఎమ్మెస్, పర్వతరెడ్డి వేణు, జలదంకి శ్రీను, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోజంతా వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం



రెంటచింతల, (శుభోదయం న్యూస్): అల్పపీడన ప్రభావంతో రోజంతా ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో మండల వ్యాప్తంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. రాత్రి,పగలు తేడా లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం చాలా వరకు ఇంటికే పరిమితమైంది.కాలు బయటపెట్టే వీలు లేకుండా రోజంతా వర్షం కురుస్తుండడటంతో జనం అవస్థల పాలయ్యారు. అత్యవసర పనులపై బయటకు వచ్చినవారు గొడుగులు ధరించి బయటకు వచ్చి పనులు చక్కబెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. వ్యాపారాలు సాగక చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు వ్యాపారులు దిగాలు చెందుతున్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి.డ్రెయినేజీలలో వర్షపు నీరు పొంగిపొర్లుతోంది. మండలంలోని పాల్వాయి, పశర్లపాడు గ్రామ సమీప వాగులు ఉధృతంగా ప్రవహిస్తోండటంతో ఆయా గ్రామాల నుంచి రాకపోకలు స్తంభించాయి. రెంటచింతల సమీపంలోని గోలి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారిపై రాకపోకలు చాలావరకు తగ్గాయి. నీటి ఉధృతికి వాగులో కొట్టుకుపోకుండా స్థానిక పోలీసులు సహాయక రక్షణ చర్యలు చేపట్టారు. కాగా వర్షంతో వర్షాధారిత పంటలకు ఎంతో ఊరట లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాధాన్యత క్రమంలో హామీలను అమలు చేస్తున్నాం



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :సామాజిక భద్రతలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు.శనివారం స్థానిక ప్రకాశం నగర్ లో టిఎన్టీయూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను, అధికారులు తదితరులతో కలిసి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్లను అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ఆగస్టు నెల పెన్షన్ పంపిణీకి సంబంధించి సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన అర్హులైన లబ్ధిదారులు అందరికీ పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో వివిధ కారణాల చేత లబ్ధిదారులకు తొలగించిన పెన్షన్ ను వారి అర్హత ఆధారంగా తిరిగి పెన్షన్ అందించే ప్రక్రియను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టనున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రాధాన్యత క్రమంలో హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పెంచిన పెన్షన్ లను లబ్ధిదారులకు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం జరిగిందని, అదేవిధంగా యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణను అందిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ

# సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ పదవీ విరమణ



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): సుధీర్ఘ కాలం విధులను సమర్ధ వంతంగా నిర్వహించి నేడూ పదవీ విరమణ చేయుచున్న సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ సేవలు అందించే క్రమంలో చూపిన పనితీరు అభినందనీయం అని జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి సిహెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీపీఆర్వో ఐ. కాశయ్య, డివిజనల్ పిఆర్వో ఎమ్. లక్ష్మణా చార్యులు,సహాయ సమాచార కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలియజేశారు.తూర్పు గోదావరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ లో 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాలం టైపిస్ట్ గా , సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన నేతల పుల్లమాంబ 31.8.2024 పదవీ కార్యక్రమం స్థానిక ఆనం కళాకేంద్రం సర్వరాయ వేదిక పై ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పుల్లమాంబ , శ్రీనివాస శర్మ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. 1987 లో టైపిస్టు గా కొవ్వూరు డివిజనల్ పి ఆర్వో కార్యాలయంలో పనిచేసి, నరసాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం లలో పని చేసే నేడు పదవీ విరమణ చెయ్యడం జరిగిందన్నారు. పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేసిన తోటి ఉద్యోగులకు, స్నేహితులు, బంధు మిత్రులకు ఎన్.పుల్లామాంబ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ చేసి సన్మానం చేసిన వారిలో సహాయ ఇంజనీర్ కె. శాంతి కుమారి , లైబ్రేరియన్ వి. శేఖర్, టైపిస్టు సిహెచ్. రామకృష్ణా, ఈ సురేష్, జూనియర్ అసిస్టెంట్ కే సోమ శేఖర్, సిబ్బంది పి. వేంకటేశ్వర రావు, రమణ, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# జిజీయూలో 13 నుంచి మేధ ఉత్సవాలు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా గోదావరి గ్లోబల్ విశ్వ విద్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీ నుంచి మేధ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) రిజిస్ట్రార్ డాక్టర్ పి. ఎం.ఎం.ఎస్ .శర్మ తెలిపారు. ఈ ఉత్సవాలు రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిజియూలో శనివారం జరిగిన కార్యక్రమంలో మేధ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ శర్మ మాట్లాడుతూ మేధలో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో, ఇంట్రాక్టివ్ వెబ్ డిజైన్,హాక్ తన్, రోబో రేస్, టెక్నికల్ క్విజ్, టెక్నికల్ టాక్స్, ఫిలిం మేకింగ్, ట్రజర్ హంట్ తోబాటు స్పాట్ ఈవెంట్స్ కూడా ఉంటాయని చెప్పారు. పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలవారు లో సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా మేధ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం . శ్రీనివాసరావు, గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(గైట్) అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి., జయానంద కుమార్, గైట్ ఇంజనీరింగ్ కళాశాలఅటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .వి. ఎస్ .బాబు, గైట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి .జి .రామానుజం, గైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వల్లి మాధవి, గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రామచంద్రన్, జి జి యు డీన్ డాక్టర్ ఎన్. లీలావతి, మేధ కన్వీనర్లు డాక్టర్ బి. సుజాత, డాక్టర్ ఆర్. తమిళ కోడి తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి జీవకారుణ్య ఆశ్రమంలో పింఛన్ల పంపిణీ



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): శనివారం ఉదయం నారాయణపురం లో ఉన్న శ్రీ గౌతమీ జీవ కారుణ్య వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ వృద్ధులకు సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు కలెక్టర్ పి ప్రశాంతి అందచేశారు. ఆగస్ట్ నెలకు చెందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సెప్టెంబర్ 1 వ తేదీ ఆదివారం సెలవు దినం కావడం తో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే పంపిణి చేస్తున్నట్లు వృద్ధులకు తెలియ చేశారు. స్వయంగా జిల్లా కలెక్టర్ వొచ్చి పెన్షన్ అందచెయ్యడం పట్ల వృద్దులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవ కారుణ్య వృద్ధ ఆశ్రమం లో 60 మంది పెన్షన్ లబ్దిదారులకు ఫించన్ అందచేస్తూన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,39,924 మందికి ఉదయం నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక క్రమ శిక్షణతో కూడి అంద చెయ్యడం లో అధికారులు, సిబ్బంది పని తీరును కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఉదయం పది గంటలకే 83 శాతం మందికి ఇంటి వద్దనే పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదరపు కమిషనర్ పి ఎమ్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ లో మాధురి సంతోషికి పి.హెచ్.డి



రాజానగరం, (శుభోదయం న్యూస్) : డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ లో పెదిరెడ్ల మాధురి సంతోషి కి పిహెచ్డి అవార్డును వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేస్తూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ రీసెర్చ్ సెంటర్ రాజమహేంద్రవరం ప్రభుత్వ అటానమాస్ కాలేజ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ నుండి మాధురి సంతోషి పిహెచ్డి పూర్తి చేశారని తెలిపారు. "రేర్ ఎర్త్ మెటల్ డోప్డ్ ఇన్ ఆర్గానిక్ క్రిస్టల్స్ ఫర్ ఆప్టికల్ అండ్ యాంటీమైక్రోబియల్ ఇన్వెస్టిగేషన్స్" అనే అంశంపై డాక్టర్ కె రామచంద్రరావు పర్యవేక్షణలో ఫుల్ టైం పీహెచ్డీ పూర్తి చేస్తారని చెప్పారు. మాధురి సంతోష కి రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఆర్ అండ్ డి సెల్ ఆచార్య కె రమనేశ్వరి అభినందించారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాజమహేంద్రవరం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ను తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ శనివారం ఆకస్మాకి తనిఖీ చేశారు. స్టేషన్ తనిఖీకి వచ్చిన ఎస్పీని స్టేషన్ సీఐ అప్పారావు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ మరియు స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన గ్రేవ్ కేసులపై ఆరా తీశారు. అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ల లోగల సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరుపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి గ్రేవ్ కేసులలో పురోగతి సాధించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని, అలాగే మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ మరియు రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. బ్లూ కోల్ట్స్ మరియు రక్షక్ మొబైల్ గంట గంటకు తమ లొకేషన్ మార్చుకుంటూ అప్రమత్తంగా తిరుగుతూ, తిరుగుతున్న లొకేషన్ కంట్రోల్ రూమ్ వారికి తెలియపరచాలన్నారు. అనంతరం సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# అద్వికా 24 టెక్ ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ




రాజానగరం, (శుభోదయం న్యూస్): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19,20 తేదీలలో "అద్విక 24" జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ పార్టీలో "అద్విక-24" జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ కు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (సెప్టెంబర్ 19,20 తేదిలలో) నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ "అద్విక-24"ను నిర్వహిస్తున్నారని అన్నారు. అద్విక టెక్ ఫెస్ట్ లో పేపర్ ప్రెజెంటేషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, టెక్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, షర్ట్ ఫిల్మ్ మేకింగ్, ప్రెజెంటేషన్ ఆఫ్ ఐడియా విత్ వర్కింగ్ హైపోథిసిస్ డిబేట్ వంటి సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఇంజనీరింగ్ తో పాటు కంప్యూటర్ సంబంధిత కోర్సులు చేస్తున్న విద్యార్థులందరూ దీనిలో పాల్గొనేందుకు అర్హులేనని తెలిపారు. రెండు రోజుల టెక్ ఫెస్ట్ లో పాల్గొనేందుకు ఆన్ లైన్ ద్వారా రూ.200తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అద్విక 24 టెక్ ఫెస్ట్ కు కన్వీనర్ గా ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ గా సైన్స్ అండ్ హ్యూమనిటీస్ ఇంజనీరింగ్ కోర్సు కోఆర్డినేటర్ డా. జి. కీర్తి మరిట వ్యవహరిస్తున్నారని అన్నారు. అడ్వైజరీ కమిటీ మెంబర్స్ గా పి.సురేష్ వర్మ, వి.పెర్సిస్, ఎం.కమలకుమారి, బి.కెజియారాణి, డి.లత మరియు ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ గా డా.జి.వెంకటరావు, డా.డి.అప్పలరాజు, ఎం.బాలకృష్ణ, డి.రాంబాబు, బి.వి.అలిబాబా మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్స్ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ద్వారా సంప్రదించాలన్నారు.

# జిల్లాలో రూ.2 లక్షల 39 వేల 924 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా, (శుభోదయం న్యూస్):జిల్లాలో 2 లక్షల 39 వేల 924 మందికి రూ.102 కోట్ల 31 లక్షల 63 వేల 500 రూపాయలు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటో గ్రఫీ మంత్రి కందుల దుర్గే ష్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి, ఉండ్రాజవరం మండలం కె. సావరం, నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందులు దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. నిడదవోలు అర్బన్ సంబంధించి 4295 మందికి ఒక కోటి 88 లక్షల 48 వేల 500, నిడదవోలు రూరల్ సంబంధించి 10520 మందికి 4 కోట్ల 50 లక్షల 78 వేల 500, ఉండ్రాజవరం మండలంలో 10 వేల 483 మందికి 4 కోట్ల 46 లక్షల 81 వేల 500 పెరవలి మండలం 10 వేల 371 మందికి 4 కోట్ల 36 లక్షల 57 వేల రూపాయల పెన్షన్లు నగదు చెల్లింపు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిడదవోలు నియోజక వర్గం లో రూ.11 కోట్లతో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకం గా ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్లు లబ్ధిదారులకు అందజేస్తున్నా మన్నారు. ఆగస్టు నెల పెన్షన్ పంపిణీకి సంబంధించి సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒక రోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన అర్హులైన లబ్ధిదారులు అందరికీ పెన్షన్ అంద జేస్తున్నామన్నారు. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే లబ్ధిదారుల ఇంటి వద్ద కే వెళ్లి పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రాధాన్యత క్రమంలో హామీలను నెరవేర్చుతున్నా మన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పెంచిన పెన్షన్ లను లబ్ధిదారులకు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందులు దుర్గేష్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు, అధికారులు మండల ప్రత్యేక అధికారి, ఎ.దుర్గేష్ ఎంపి డిఓ, పి. శామ్యూల్, మండల తాహి సిల్దార్ బి. నాగరాజు నాయక్, ఉప్పులూరు రామ్మోహన్ రావు, యం. డి. అక్రమ్, ముప్పిడి రాజరత్నం, త దితరులు పాల్గొన్నారు.

## పర్యావరణపరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - సిడిపిఓ



కావలి, (శుభోదయం న్యూస్): కాలుష్యంకోరలలోచిక్కుకుని పర్యావరణ ంకలుషితమవుతున్న ప్రస్తుతతరుణంలో పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తెరిగి మొక్కలునాటాల్సిన అవసరంఉందని కావలి మహిళాశిశుసంక్షేమశాఖ ప్రాజెక్ట్ అధికారి సౌజన్య అన్నారు. శనివారం తమప్రాజెక్టుకార్యాలయంలో అదనపు సిడిపిఓశారద,కార్యాలయ సిబ్బందితోకలిసి మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ తన తల్లిపేరుమీద ఒకచెట్టు రేపటి తరం కోసం కార్యక్రమంలో అంగన్వాడీలందరూ భాగస్వాములు కావాలన్నారు. కావలిప్రాజెక్టు పరిధిలోని 14 సెక్టార్లలో ఆయా సూపర్వైజర్ల పర్యవేక్షణలో మొక్కలు నాటాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు తమవంతుకృషి చేయాలన్నారు. సెప్టంబరునెల మొదటితేదీ నుండి నెలాఖరు వరకుజరిగే పోషణ మాసోత్సవాలలోకూడా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో మొక్కలునాటే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. పై కార్యక్రమంలో సెక్టారుపర్యవేక్షణ అధికారులు కోటేశ్వరి, సుహాసిని కార్యాలయసిబ్బంది సాయికుమార్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తనకల్లు మండలం

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పి.మల్లిఖార్జున



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పి మల్లికార్జున ఎంపికైనట్లు ఆయన ఓ ప్రకటన లో తెలిపారు .తనను ఎంపిక చేసిన సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్ కు మరియు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లికార్జున మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బీసీల సంక్షేమానికి పాటుపడతానని తెలియజేశారు.

## పండగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ



తనకల్లు, (శుభోదయం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కదిరి నియోజవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంలో తనకల్లు మండలం బాలసముద్రం పంచాయితీలో బాలసముద్రం గోవిందు వారి పల్లి సి బి కాలనీ శివపురం కొక్కంటి క్రాస్ నందు ఒకటో తారీకు ముందు రోజునే పింఛను పంపిణీ చేసినందుకు ప్రతి ఒక్కరు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఒక పండగ వాతావరణంలో పంపిణీ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న సత్య సాయి జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ క్లస్టర్ ఇంచార్జి పిజి మల్లికార్జున వాల్మీకి అధ్యక్షుడు అశోక్ తెలుగు యూత్ ప్రధాన కార్యదర్శి పులి మహేష్ బాబు వెంకటరమణ రామాంజనేయులు విఆర్ఓ నజీర్ ఇంజనీర్ లోకేష్ టెక్నికల్ అసిస్టెంట్ మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):ఈవీఎంలు మ్యానిపులేషన్ చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. శనివారం రాజమహేంద్రవరం మార్గాని ఎస్టేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ నగర పార్టీ అధ్యక్షులు అడపా శ్రీహరి మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మార్త లక్ష్మి నక్క శ్రీ నగేష్ తదితరులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ఎన్నికలలో ఈవీఎంలు మ్యానిపులేషన్ చేసి అధికారంలోకి వచ్చిన విధానంపై చర్చ జరుగుతుందని అన్నారు. ఎన్నికలు అయిన తర్వాత 45 రోజులు ఈవీఎం లను భద్రపరచవలసి ఉండగా ఎన్నికల నియమావళి ని తుంగలో తొక్కి ఈవీఎం లను, స్లిప్పులను నిర్వీర్యం చేశారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను కొనుగోలు చేసి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల నుంచి ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ నడపడంలో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని పేర్కొన్నారు. ఈవీఎంలను 12 గంటలు ఉపయోగించిన తర్వాత 99% బ్యాటరీ తగ్గుతుందని అయితే 21 రోజుల తర్వాత 99 శాతం ఈవీఎంలలో బ్యాటరీ రీఛార్జ్ ఏఎలా ఉంటుందని ప్రశ్నించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ పై టిడిపి నాయకులు సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశం అని చెబుతున్న భారతదేశంలో ఈవీఎంల మాన్యు ప్లేట్చేసి ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం దారుణం అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పై సమగ్ర వచారణ జరపాలని డిమాండ్ చేశారు. గుడ్లవల్లేరు సంఘటనను పక్కదారి పట్టించేందుకు ముంబాయి నుంచి పెయిడ్ ఆర్టిస్ట్ కాదంబరి ని తీసుకొచ్చి సంఘటనను ప్రక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. 300 మంది విద్యార్థినులు తమకు జరిగిన అన్యాయంపై వెలుగెత్తి ప్రశ్నిస్తుంటే కాలేజీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నా కాంటిన్ లో నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని అన్నారు. డ్రైనేజీలో నీటితో ప్లేట్లు కడుగుతున్నారని వివరించారు. నూజివీడు ట్రిబుల్ ఐఐటీ హాస్టల్ లో భోజనం సౌకర్యం బాగాలేదని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విష జ్వరాలతో, కలుషిత ఆహారంతో అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించే వారిని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో విద్యార్థులకు కుళ్ళిన కోడిగుడ్లు అందజేస్తున్నారని విమర్శించారు. హాస్టళ్లల్లో నాసిరకం ఆహార పదార్థాలు అందించి అధ్వానంగా తయారు చేశారని అన్నారు. చంద్రబాబు మూడు నెలల పాలన అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వ్యవహారంలో మీడియాను ఎందుకు ప్రవేశించకుండా అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు నిర్వాహకం వల్లే డ్యాం కు నష్టం వచ్చిందని కేంద్ర కమిటీ నిర్ధారించిందని తెలిపారు. దీనిని పక్కదారి పట్టించేందుకు పోలవరం కు సంబంధించిన ఫైల్స్ దగ్ధం అయినట్లు నాటకం ఆడి అమాయకులైన ఇరిగేషన్ అధికారులను సస్పెండ్ చేశారని తెలిపారు. ఒక విషయాన్ని కప్పిపుకోవడం కోసం డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ కాంట్రాక్టర్ల నుంచి 5 శాతం కమిషన్ అడుగుతున్నాడని ఆరోపించారు. ఆవ భూముల వ్యవహారంలో డబ్బులు ఎవరి ఖాతాలో పడ్డాయో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తమ హయాంలో రాజమండ్రిలో లాలాచెరువు వద్ద పది కోట్లు విలువ గల ఇసుకను నిల్వ చేసామని ఆ ఇసుక ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. ప్రస్తుతం కృత్రిమ కొరత సృష్టించి ఇసుకను ప్రజలకు అందుబాటులో లేకుండా చేసి యూనిట్ ఇసుక 6 వేల రూపాయలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీ ఏమయిందని ప్రశ్నించారు. అవినీతి జరిగితే గొంతెత్తి ప్రశ్నిస్తామని అన్నారు. ఈవీఎం లను మ్యానిపులేషన్ చేసి నెగ్గిన ఎమ్మెల్యే, ఈ .వీ.ఎం మ్యానిపులేషన్ చేసి నెగ్గిన ముఖ్యమంత్రి అని పిలుస్తామని అన్నారు. ఇదే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అడప శ్రీహరి, వైసీపీ మహిళా అధ్యక్షురాలుమార్తి లక్ష్మి, వైసిపి నాయకులు నక్క శ్రీ నగేష్, మజ్జి అప్పారావు, వాసంశెట్టి గంగాధరరావు, బిల్డర్ చిన్నమజ్జి అప్పారావు, ఎన్వి శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, గణేష్, వట్టికూటి కృష్ణవేణి, రేగుళ్ల నాని, కొమ్మజి దుర్గారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను కొనుగోలు చెయ్యండి.. వారిని ప్రోత్సహించండి : కలెక్టర్ పి. ప్రశాంతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):వివిధ ప్రాంతాల నుండి హస్తకళాకారులు, నేత కార్మికుల కళాత్మకంగా తయారు చేసే ఉత్పత్తులు వినియోగదారులకు అందించే క్రమంలో గాంధీ శిల్ప బజార్ వేదికను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం స్థానిక జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న హస్తకళలు, కళాత్మక వస్త్రాల విక్రయ ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి, వివిధ స్టాల్స్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర హస్త కళాకారుల సంస్థ ఈ డీ - ఎమ్. విశ్వ , అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.అపర్ణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హస్తకళల అభివృద్ధికి, చేతివృత్తులు, చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ రాయితీలను అందిస్తుందన్నారు. భారత ప్రభుత్వం సహకారంతో వినియోగదారుల అభిరుచికి అనుకూలంగా ఉత్పత్తులను తయారుచేసి ఇటువంటి వేదికల ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్ ఈ సందర్శించి ఇక్కడ ప్రదర్శించిన కళాత్మకమైన ఉత్పత్తులు డార్మెట్స్, హౌస్ డెకరేషన్ మెటీరియల్, హ్యాండ్ బ్యాగ్స్ మరియు వివిధ రకాల డిజైన్ శారీలను కొనుగోలు చేయడం ద్వారా చేతివృత్తుల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహాన్ని అందించినవారు అవుతారన్నారు. కళకు వెల కట్టలేమని ఈ ప్రదర్శనలో పెట్టిన ప్రతి వస్తువు కళాత్మకతగా వున్న ఉత్పత్తులని నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి హస్తకళల అభివృద్ధికి, గుర్తింపు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు.సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం హస్తకళలు, చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభకు గుర్తింపుగా హ్యాండ్ క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ ఇటువంటి ప్రదర్శనలు వారి విశిష్టతను తెలిపే విధంగా ఇవ్వడం శుభ పరిమాణం అన్నారు. రాజమహేంద్రవరం నగరంలోని పౌరులకు తమ హస్త కళాకారులు, చేనేత కార్మికులు తయారు ఉత్పత్తులను విక్రయించడానికి ఈ ఎగ్జిబిషన్ చక్కని వేదికని, నగర ప్రజలందరూ ఈ చెప్పిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హస్త కళలు, చేనేత ఉత్పత్తులు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్.విశ్వ మాట్లాడుతూ గాంధీ శిల్ప బజార్ను డెవలప్మెంట్ కమీషనర్ (హస్తకళలు), %ణజ(ు%) కార్యాలయం, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ స్పాన్సర్ చేస్తుందన్నారు. ఈ గాంధీ శిల్ప బజార్ 30 ఆగస్టు నుండి 5 సెప్టెంబర్ 2024 వరకు ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాలతో సహా 7 రోజులు ప్రతిరోజు ఉదయం 11:00 గంటల నుండి రాత్రి 9:00 వరకు ప్రజలకు తెరిచి ఉంటుందన్నారు. భారతదేశం నలుమూలల నుండి దాదాపు 50 మంది హస్తకళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొనడం జరుగు తుందన్నారు. ఇక్కడ వారు వివిధ రకాల హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తు లను ప్రదర్శిస్తారని, ఈ ఏడాది జరిగే కార్యక్రమంలో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, చెక్కబొమ్మలు, తోలు బొమ్మలు, మచిలీపట్నం నుంచి కృత్రిమ ఆభరణాలు, మదనపల్లి నుంచి కుండలు, ఏలూరు నుంచి తివాచీలు, నర్సాపూర్ జరీ వస్తువులు, మచిలీపట్నం, వెంకటగిరి, మంగళగిరి నుంచి కలంకారి బ్లాక్ ప్రింట్లు ఉంటాయి. ఉప్పాడ చీరలు, బీహార్ నుండి బగల్పూర్ సిల్క్, మధ్య ప్రదేశ్ నుండి కోసా చీరలు, కాశ్మీరి సిల్క్ మరియు బెంగాల్ కాటన్లు, ఆంధ్ర ప్రదేశ్ మరియు భారతదేశంలో గల వివిధ ప్రాంతాల నుండి హస్తకళాకారులు, నేత కార్మికులు మరియు తయారీదారులు గాంధీ శిల్ప బజార్లో తమ కళాత్మక హస్తకళలు మరియు వస్త్రాలను ప్రదర్శించడంతో పాటు వినియోగదారులకు విక్రయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి



తనకల్లు, (శుభోదయం న్యూస్): కదిరి సబ్-డివిజన్ నందు వినాయక చవితి ఉత్సవ కమిటిల నిర్వాహకులకు మరియు ఉత్సవ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొనేవారు పోలిసువారి అనుమతి తప్పక తీసుకోవాలని పోలీసులు తెలిపారు. అనుమతి కొ రకు ఈ క్రింద తెలిపిన విదముగా మీరు మీ సెల్ ఫోన్ ద్వారా లేదా కంప్యూటర్ లో లేదా లాప్ టాప్ నందు పోలిసు వారికి తగిన వినతి పత్రము ద్వారానే సమర్పించ వలెను. ఆన్లైన్ అప్లై చేసిన తర్వాత మీకు పోలీస్ వారు ఇచ్చే సూచనలు, నిమర్జనం కొరకు మీకు కేటాయించిన రూట్ మరియు టైం, ప్లేస్ తప్పక పాటించవలెను. ద్వారా వినతి పత్రము నమోదు చేసుకోవడానికి ఈ క్రింద తెలిపిన విదంగా నమోదు చేసుకోవాలి. మొదటగా మీ యొక్క సెల్ ఫోన్ లేదా/ కంపూటర్ నందు సైట్ నందు అను సైట్ లేదా 7995095800 అను నంబర్ కు అని మెసేజ్ చేసిన వచ్చే లింక్ ఓపెన్ చేసి అందులో మీయొక్క సెల్ ఫోన్ నంబర్ తో లాగిన్ అవ్వాలి. మీ సెల్ ఫోన్ కు వచ్చే ని ఎంటర్ చేసిన తరువాత మీకు వినతిపత్రము ఓపెన్ అవుతుంది.వినతిపత్రము ఓపెన్ అయిన తరువాత అందులో మీ కమిటి యొక్క వివరాలు (పెద్దమనుషుల పేర్లు మరియు ఫోన్ నెంబరు తదితర వివరాలు) మరియు వినాయక విగ్రహము వివరాలు మరియు విగ్రహము పెడుతున్న వారి వివరాలు పొందుపరచాలి.

## ఎన్.పి కుంటలో ఘనంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ...



నంబులపూలకుంట (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని సోలార్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఎం వేమయ్య యాదవ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్. పి కుంట పరిసర ప్రాంతాల్లో 4000 కోట్లు యురేనియం ప్రాజెక్టు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల ప్రతిఫలమే ఈ సోలార్ ప్రాజెక్ట్ ఇక్కడికి రావడం అని తెలియజేశారు.. సోలార్ లో భూములు కోల్పోయిన రైతులకు ఇంటికి ఒక ఉద్యోగం చొప్పున ఇచ్చారని,అరకొర పరిహారం చెల్లాయని వారు అంటున్నారు..ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులకు అభద్రత కల్పించడం సరైన పద్ధతి కాదని ఉద్యోగులకి సరైన భద్రత కల్పించాలని ఆయన తెలియజేశారు...ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్,ఏఐటీయూసీ మధు నాయక్,ఎన్. పి కుంట ఇలియాజ్,తదితరులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు..



## హామీలు నెరవేర్చిన ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోండి...




నంబుల పూలకుంట 31 ఆగష్టు, (శుభోదయం న్యూస్): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రికి సాటి రారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడారు. మండల కేంద్రంలోని వృద్ధులకు , వితంతువులకు, వికలాంగులకు, ఎమ్మెల్యే కందికుంట పెన్షన్లను పంపిణీ చేశారు.పీర్ల చావిడివద్ద ప్రజలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నంబులు పూలకుంట మండల కేంద్రంలోని స్మశాన వాటికలకు స్థలము చూపాలని తాహసిల్దార్ నరేంద్ర కుమార్ కు సూచించారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వితంతువులకు, త్వరలో ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తుందన్నారు.మండలంలో భూమిలేని నిరుపేదలందరికీ భూమి ఇచ్చే ప్రణాళిక కూడా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ చూపుతున్నట్లు తెలిపారు.గత వైకాపా ప్రభుత్వం పెన్షన్ దారులకు 3000 ఇస్తామని చెప్పిన మాటలు నెరవేర్చలేక పోయారన్నారు. 2000రూపాయల పెన్షన్ నుంచి 3000 పెన్షన్ ఇచ్చేందుకు ఐదేళ్ల కాల పరిమితి పట్టిందన్నారు. తెదేపా ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో లక్ష్యంగా ఉన్నామని ఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ నరేంద్రకుమార్,ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ బాబు, చంద్రశేఖర్, సర్పంచ్ అంజనమ్మ,తెదేపా నాయకులు అంజినప్ప నాయుడు, పౌల్ రెడ్డి,దండే రవిశంకర్, గంగిరెడ్డి, దండే గంగశేఖర్, శ్రీరాములు నాయుడు నరసింహులు, వంకమద్ది రవి, వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయక పెన్షన్ల పంపిణీ!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): వర్షాన్ని సైతం లెక్క చేయక టంగుటూరు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వీలైనంతవరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రధానంగా టంగుటూరులోని వాణి నగర్, శ్రీనివాస నగర్, చెల్లెమ్మ తోట, అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్, తదితర ప్రాంతాల్లో మరియు మండల పరిధిలోని ఎం నిడమానూరు, కాకుటూరివారిపాలెం తదితర ఇతర అన్ని గ్రామాల్లో సైతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇదిలా వుండగా పూర్తిగా పెన్షన్లు అందని ప్రాంతాలన్నీటికి ఆదివారం సెలవు కనుక, సోమవారం నుండి యధావిధిగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందని సంబంధిత సచివాలయ సిబ్బంది తెలియజేయడం జరిగింది.

## సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పిస్తున్న తాసిల్దార్ నరేంద్ర కుమార్, ఎస్ఐ శ్రీధర్...



నంబులపూలకుంట, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో పౌరహక్కుల డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎవరు ఈ హక్కులను భంగం కలిగించరాదని అలాగే కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే త్వరితరగా పరిష్కారం చూపుతామని తెలియజేయగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. 1.ప్రభుత్వ నూతన పాఠశాల కావాలని ప్రభుత్వ భవనం లేక ఆర్డిటి స్కూల్ నందు విద్యాబోధన అందిస్తున్నారని ఆర్ డి టి కి సంబంధించిన మీటింగ్ ఏమైనా కండక్ట్ చేయాలంటే ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. 2. కరెంట్ మెయిన్ వైర్ ఇండ్లపై ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, అలాగే స్ట్రీట్ లైట్లు కూడా లేవని పంచాయతి కార్యదర్శి, సర్పంచ్ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. 3. మరుగుదొడ్లు, లెట్రిన్ గుంతలు లేవని వీటికి ప్రపోజల్ పంపించామని గతంలో ఉపాధి హామీపథకం సిబ్బంది తెలిపారు కానీ ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. 4. ఇల్లు లేని వారికి ఇంటి స్థలము పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వం వారు ఇల్లు నిర్మించాలని కోరారు. ఎమ్మార్వో నరేంద్ర కుమార్, ఎస్సై శ్రీధర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి

### నివాళులు అర్పించిన మాజీ మంత్రి టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి....



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : అడ్డగూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కదారి రమేష్ గారి తండ్రి కదారి పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వారి స్వగ్రామం మంగమ్మగూడెం లో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులుటైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్రావు,గూడెపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, బండి నరసింహస్వామి, గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, కన్నెబోయిన లింగస్వామి, వీరయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి పోలీసులు అధికారులు క్షమాపణ చెప్పాలి..

### బోడ సునీల్ మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి-పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల పర్యటన సందర్భంగా మంత్రులకు స్వాగతం పలికేందుకు అక్కడికి వచ్చిన నకిరేకల్ నియోజకవర్గ మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువ శాసనసభ్యులు వేముల విరేశాన్ని కేవలం దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టే అనుమతి ఇవ్వకుండా పోలీసు ఉన్నతాధికారులు దళిత ఎమ్మెల్యే వేముల విరేశాన్ని అవమానించారని అర్థం అవుతోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ శనివారం రోజున శాలీ గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఈ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించిన మాదిగ జాతి యువ శాసనసభ్యుడు వేముల విరేశాన్ని అవమానించారు నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్నది అక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు మా దళిత ఎమ్మెల్యే తెలిదా లేక తెలిసే కుట్ర జరిగిందా అనే అంశంపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ వెంటనే విచారణ చేయాలని ఎమ్మార్పీఎస్ తరుపున మేము డీజీపీకి విజ్ఞప్తి చేస్తున్నాము అధికార పార్టీలో ఉన్న దళిత ఎమ్మెల్యే పేద ప్రజల నాయకుడు వేముల విరేశం నిరంతరం ప్రజల సమస్యలను తీర్చి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే వేముల విరేశానికి జరిగిన అవమానం యావత్తు దళితులకు జరిగిన అవమానంగా భావిస్తాం వేముల విరేశంని అవమానించినా పోలీసు అధికారులచే క్షమాపణ చెప్పించాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బట్ట శ్రీనివాస్ మాదిగ సిరిపంగి పరమేష్ కారుపాటి అంబేద్కర్, బోడ అరుణ్ తోటకూరి పరుశురాం, మాచర్ల ప్రతాప్ మందుల అజయ్,

## రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్)ఆగస్టు 31: పెద్దపల్లి జిల్లా రామగుండం పర్యటన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం మీదుగా రోడ్డు మార్గంలో వస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఐటీ మరియు పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మరియు రాష్ట్ర సలహాదారులు శ్రీ. హరికర వేణుగోపాల్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రులకు పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డెఫ్ క్రికెట్ క్రీడాకారుడు పసుల రాజునీ సన్మానించి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీపీ పున్నం రవి



పెద్దంపల్లి(శుభోదయం న్యూస్ ): గ్రామానికి చెందిన డెఫ్ క్రికెట్ క్రీడాకారుడు పసుల రాజును మాజీ ఎంపీపీ పున్నం రవి సన్మానించారు. రాజు వచ్చే నెల ఢిల్లీ లో జరిగే డం అండ్ డఫ్ క్రీడలకు ఎంపిక కావడం పట్ల హర్షంవ్యక్తం చేశారు. ఢిల్లీ కి వెళ్ళడానికి ఖర్చుల నిమిత్తం 5000 /- రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఢిల్లీ లో మంచి ప్రతిభ కనబరిచి గెలుపొందలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోడేపాక అర్జున్, శ్రీకాంత్, శ్రవణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్గా జయప్రకాశ్ రెడ్డి నియామకం



పటాన్చెరువు, (శుభోదయం న్యూస్): శనివారం జై గణేష్ భక్తి సమితి కార్యవర్గం అందరూ కలిసి సంగారెడ్డి జిల్లా సెలక్షన్ కమిటీ మెంబెర్ గా జయ ప్రకాశ్ రెడ్డి ని ఎన్నుకొని నియామక పత్రం ఇవ్వడం జరిగింది. జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అప్పగించిన ప్రతి పనిని పూర్తి చేస్తానని బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ జాతీయ ప్రధాన కార్యదర్శి సి జగదీష్ తెలంగాణ వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనేశ్వరి దేవి మహేష్ చారి వీవిడిసి చంద్రమోహన్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సంపత్ రాజేష్ రాష్ట్ర సలహాదారులు క్రాంతి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజ్ కుమార్ నాయక్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విరామం లేకుండా భక్తిశ్రద్ధలతో నిరంతరంగా భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నల్తూరు గ్రామ భజన భక్తులు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో ఈనెల 28 తేదీ నుండి వచ్చే నెల 3 తేది వరకు భజన భక్తుడు కనకాచారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విరామం లేకుండా షిఫ్టుల వారికి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు. రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు. విరామం లేకుండా భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిన్నారం మండలంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సరైన సమయంలో వర్షాలు కురవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులకు ప్రజలకు శుభం కలిగే విధంగా నిరంతంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పాల్గొని భజన భక్తులతో కలిసి భజన చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో గ్రామ ప్రజలతో కలిసి బజన కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని తెలుపుతూ జిన్నారం మండలంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చేస్తున్న ప్రధాన కార్యక్రమం అభినందనీయమని అన్నారు.అలాగే భజన భక్తులు మాట్లాడుతూ భజన కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ సహకారంతో భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భజన భక్తులు తెలిపారు. గత సంవత్సరం కూడా ఇలాగే భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

## పటాన్చెరులోని బండ్లగూడలో హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలోని పెన్నార్ ఇండస్ట్రీస్ వెనుకాల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం మరియు మరమ్మతు పనుల కొరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1 కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరవడం జరిగింది, నిధులు మంజూరైన అనంతరం ఎన్నికలు రావడంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. కాగా స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బండ్లగూడలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు మరియు పనుల కొరకు మంజూరైన నిధులతో వెంటనే పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. కాగా ఈరోజు ఆగస్టు 31 శనివారం నాడు ఉదయం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాలనీ వాసులతో కలిసి స్మశాన వాటికకు నూతన ప్రహరీ గోడ నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశానికి హాజరైన....



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో కుల వివక్షత లేకుండా కుల వివక్షతను రూపుమాపే చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని తమ్మునితో పోలీసు అధికారులు బాధితులకు అండగా ఉండాలని, ఎస్సీ ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణ చేసి సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, ఎస్సీ ఎస్టీ రైతుల భూముల పట్ల రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని సమస్యలు పరిష్కరించాలని ప్రసంగిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల్ల మాణిక్యం మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రంలో దళితులపైన జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దళితులపై జరుగుతున్న కుల వివక్ష దాడులు దౌర్జన్యాలు అరికట్టాలని రాష్ట్ర రాజధానికి జిల్లా కూత దూరంలో ఉన్న నేటికీ కుల వివక్ష కొనసాగుతుందని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బాధితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం వెంటనే ఇవ్వాలనిఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పెత్తందారులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుడదు నాన్ బేలబుల్ కేసు పెట్టాలి అనిఅట్రాసిటీ కేసుల్లో కౌంటర్ కేసులు పెట్టకూడదు గతంలో పెట్టిన కౌంటర్ కేసులను ఎత్తివేయాలిదళితుల భూములకు రక్షణ కల్పించాలి పెత్తందార్ల కబ్జాలో ఉన్న భూములను తిరిగి తీసుకొని పేదలకే ఇవ్వాలికులాంతర వివాహాలను ప్రోత్సహించాలి వారికి రక్షణ కల్పించాలి ప్రోత్సాహక పారితోషికం పాటు ఉద్యోగం ఇంటి స్థలం భూమి ఇవ్వాలిసంక్షేమ హాస్టల్లో గురుకుల విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జింగ్ పెంచాలిఎస్సీ ఎస్టీ ఉద్యోగుల విధుల్లో ప్రమోషన్లు వివక్ష చూపరాదు జిల్లా కలెక్టరేట్ లో ఎస్సీ ఎస్టీ సెల్ ఏర్పాటు చేయాలి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తన ప్రసంగం ద్వారా తెలియజేయడం జరిగింది.అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య పాల్గొని అంబేద్కర్ స్ఫూర్తిని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం స్టడీ సర్కిల్ ద్వారా పట్టుదలతో చదివి విజ్ఞానవంతులుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.పి.రామారావు అంబేద్కర్ స్టడీ సర్కిల్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్ ఎస్ టి రాష్ట్రకమిషన్ ద్వారా సంగారెడ్డి జిల్లాకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని అభివృద్ధి పరచడం కోసం సంపూర్ణ సహకార అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్. నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ నాయకులు, జగన్ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి దాస్, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు సంజీవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకీ రుణమాఫీ జరుగుతుంది



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ):అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని, ఎవరూ ఆందోళన పడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ అన్నారు.శనివారం పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్ పల్లి,ఎల్లాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వేలో పాల్గొని మాట్లాడారు.రుణమాఫీ కానీ రైతులు రేషన్ కార్డు,ఆధార్ కార్డు సంబంధిత పత్రాలను అధికారులకు ఇవ్వాలన్నారు.ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమధురి,విస్తరణ అధికారి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ నక్సలైట్ బండమీది సాయిలు మృతి పట్ల సంతాపం



ఉమ్మడి మెదక్ బ్యూరో, (శుభోదయం న్యూస్):సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్ పేట మండలం బొప్పాపూర్ గ్రామ నివాసి బండమీది సాయిలు మృతి పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు సంతాపం వ్యక్తం చేశారు . ఇదే క్రమంలో బండమీది సాయిలు కుటుంబాన్ని కులంలో నుండి బహిష్కరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. 1990 దశకంలో బండమీది సాయిలు పీపుల్స్ వార్ పార్టీలో నక్సలైట్ గా కార్యక్రమాల నిర్వహిస్తున్న తరుణంలో ఆయనను లొంగిపోవాలని పోలీసులు వారి కుటుంబాన్ని వేధించారు . ఇదె తరుణంలో తాను లొంగిపోతానని వారి సోదరుడు బండమీది మల్లయ్య ద్వారా నాకు సమాచారం అందించారు. ఆస శ్రీరాములు మరియు దిగవంత శాసనసభ్యులు ఆనాటి నా సహచర పాత్రికేయుడు మిత్రుడు సోలిపేట రామలింగారెడ్డి తో చర్చించి నాటి ఉమ్మడి మెదక్ జిల్లా పోలీస్ సూపర్డెంట్ నందూరి సాంబశివరావు ముందు హాజరు పరిచి లొంగిపోవడానికి సహకరించామని అస శ్రీరాములు గుర్తుచేశారు. ఆ తర్వాత నాటి మెదక్ జిల్లా కలెక్టర్ లతా కృష్ణారావు తో చర్చించి లొంగిపోయిన నక్సలైట్లకు ప్రోత్సహించే విధంగా ఉపాధి కోసమని ట్రాక్టర్ మంజూరు చేయడంలో కూడా నాడు సహకరించినట్లు అస శ్రీరాములు తెలిపారు. బొప్పాపురం లోని సాయిలు వారి సోదరులు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ వారి కుటుంబ సభ్యులకు పూర్తి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు కుల వివక్షత పట్ల ఆందోళన నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కుల వివక్షత కుల బహిష్కరణకు ఆస్కారం లేదని అస శ్రీరాములు ఆందోళన వ్యక్తం చేశారు .పూర్వకాలం నాటి ఆచారాలు కొనసాగించి వేధించడం సరి కాదని సమస్యలు తలెత్తినప్పుడు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రతి కుటుంబ సభ్యులు సోదర భావంతో నిలవడానికి కృషి చేయాలని లేనిపక్షంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించి ప్రతి ఒక్కరు నడుచుకోవాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు . కుల బహిష్కరణ పట్ల బొప్పాపురం గ్రామస్తులు పునరాలోచించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు కోరారు.

## దుబ్బాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుకు రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దుబ్బాక పట్టణ కేంద్రంలో రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, %ఐజజ% బ్యాంక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం



ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీ ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన %ఝుఖఎం%. వైస్ చైర్మన్ కాల్వ నరేష్గారి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి. మచ్చ. శ్రీనివాస్. మండల అధ్యక్షులు కొంగరి రవి. మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట.ఏసు రెడ్డి. సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, తునికి సురేష్, సొసైటీ డైరెక్టర్లు. బోయ యాదగిరి.మల్లు గారి.చంద్రారెడ్డి, సద్ది రాజిరెడ్డి, చర్లపల్లి బాల్ రెడ్డి ఎల్లం.గడిల జనార్దన్ రెడ్డి.గుండా శంకర్. ఆకుల భరత్, గడ్డం శ్రీనివాస్ గౌడ్ మాడుగుల ఎల్లం, మట్ట కిషన్ రెడ్డి, కీసరి శ్రీను, తుమ్మ శంకర్ మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణను కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

### రామగుండం గురుకుల కళాశాల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపెల్లి సతీష్



రామగుండం,(శుభోదయం న్యూస్ ):డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణను గోదావరిఖనికి వచ్చిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం గురుకుల కళాశాల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపెల్లి సతీష్ శనివారం కలిశారు. రామగుండం నియోజక వర్గంలోని రామగుండంలో గల సాంఘిక, సంక్షేమ ఎస్సీ మహిళా గురుకుల కళాశాలకు వెళ్లే రహదారి పూర్తి స్థాయిలో బురద నీటితో గుంతలు, గుంతలుగా మట్టి రోడ్డు కావడం వల్ల చెదిరిపోయిందని, అటుగా వెళ్లే రామగుండం గురుకుల కళాశాల, మోడల్ స్కూల్, ఐటిఐ కాలేజీకి వెళ్లే విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు చాలా అవస్థలకు గురవుతన్నారని, రామగుండం నుంచి అంతర్గాంకు వెళ్లే ప్రజలు కూడా ఆ మార్గం గుండానే ప్రయణిస్తారనని, కావునా అధిక ప్రజలు ప్రయాణించే ఆ రోడ్డు నిర్మాణం చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు సహకరించాలని, అలాగే ఎంపీ ఫండ్స్ నుంచి రామగుండం మహిళా గురుకుల కళాశాలలో పేరంట్స్ రూం, వాటర్ బోర్, పూర్తి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, పిల్లలకు హాస్టల్స్ పూర్తి స్థాయిలో బెడ్స్, బిల్డింగ్‌కు పేయింట్స్ వేయాలని, నాణ్యమైన ఆహారం అందించాలని, పూర్తి స్థాయి అధ్యాపక బృందాన్ని నియమించాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కేసులు నిర్వీర్యమవుతున్నాయని, ఈ కేసుల్లో నాన్ బెయిబుల్ ఇష్యూ చేయాలని, నిరుపేద దళిత కుటుంబా%ఖ%లు దున్నుకుంటున్న అసైన్ భూములకు దళితులకు పట్టాలు అందించాలని, దళితుల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని, ఎస్సీ కార్పొరేషన్ నిధులు త్వరితగతిన విడుదల చేసి, దళితుల బంగారు భవిష్యత్‌కు కృషి చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామగుండం సాంగిక సంక్షేమ మహిళ గురుకుల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు వైస్ చ్కెర్మన్ గాదె క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్, కార్యదర్శి సంకే సతీష్, జాయింట్ సెక్రటరీ స్వాతి, అడ్వైజర్స్ భాగ్యలక్ష్మి, పల్లె శ్రీనివాస్, శంకర్, తిరుమల, నిర్మల, దుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి చైర్మన్ ఎన్ బలరాం మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి వినతి పత్రం ఇచ్చిన....

### తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



గోదావరిఖని టౌన్, ఆగస్టు31, (శుభోదయం న్యూస్) : తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు ఈరోజు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మక్కన్ సింగ్ చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన పెద్దలు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి గారు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు మంచిర్యాల ఎమ్మెల్యే. ప్రేమ్ సాగర్ రావు సింగరేణి చైర్మన్ బలరాం గారికి తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆర్ జి టు అధ్యక్షులు కమటం సందీప్ ఆర్ జీ వన్ అధ్యక్షులు సరిగమ్మల మధు వినతి పత్రాలు అందజేయడం జరిగింది ప్రియతమా యంగ్ టైగర్ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు శుభపరిణామం ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చడానికి ప్రజల పాలన మొదలుపెట్టడం జరిగింది ప్రతి ఒక్కరిని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజా పాలన పై మొదటి అడుగు వేయడం జరిగింది ప్రజల పాలన సింగరేణి కాంట్రాక్టు కార్మికులని వారి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అంధిచి కాపాడడానికి ఎప్పుడు ముందుంటామని వారు చెప్పడం జరిగింది 22 జీవో అమలుకు నాపోరాటం ఎప్పుడు నా తమ్ములు నాకుటుంబ సభ్యులు ఈ సిగరేణి ఎన్టిపిసి, ఎఫ్సీఐ, మున్సిపల్ పాల్ కార్మికుల కోసం ప్రయతమా ముఖ్య మంత్రి తో మాట్లాడి అమలు చేయిస్తా అని ఎమ్మెల్యే మాటిచ్చిచారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు కమటం సందీప్ దీపక్ మధు రవి కిరణ్ మహేందర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అతి భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): పెద్దపల్లి జిల్లాలో రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 31 సెప్టెంబర్ 1న అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వీటి వల్ల పెద్ద ఎత్తున వరదలు వచ్చే ప్రమాదం ఉందని దీనిని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలని రోడ్ల పై వరద నీటిని ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు స్థానిక సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు అతి భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అవ్వ తాతలకు ఆగస్టు 31వ తేదీ పింఛన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం

### అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ తప్పని సరి



సిద్ధవటం, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని బొగ్గిడి వారి పల్లి పంచాయతీ నిర్మల్ గిరి కాలనీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం పంచాయతీరాజ్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ కొప్పాల వెంకటసుబ్బయ్య రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కుప్పల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క పెన్షన్ దారులు పెన్షన్ అందుకుంటున్న పేద ప్రజలను ధనికులు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక నోట్లో ఉన్నా కూడా పెద్ద కుమారుడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆగస్టు 31వ తేదీ పింఛన్లు మంజూరు చేయడం చాలా గర్వకారణం అన్నారు దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వానికి సాధ్యం కానీ పని చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఆగస్టు 31వ తేదీ పింఛన్లు పంపిణీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ తుడిచిపెట్టి పోతుందన్నారు మండలంలో ఉన్న కొంతమంది మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు త్వరలో కూటమి ప్రభుత్వంలోనికి వలసలు తప్పవని ఆయన అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కూడా కూటమిదేహవా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు రామ్మోహన్ నాయుడు వీఆర్వో రేణుక గ్రామపంచాయతీ సెక్రటరీ సుజాత తెలుగుదేశం పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదిరి సబ్ రిజస్ట్రార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందికుంట




తనకల్లు, ( శుభోదయం న్యూస్) :కదిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కదిరి శాసనసభ సభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది ప్రతి పనికి ఒక రేటును నిర్ణయించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకొని ఆయన స్వయంగా తనిఖీ ఇబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సిబ్బంది పనితీరుపై వారం రోజులు లోపు పని తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రామగుండం నగరం పరిధిలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును నిర్మిస్తాం

### ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు కృషి



రామగుండం, (శుభోదయం న్యూస్): రామగుండం ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశాన్ని ప్రజా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మించాలని నిర్ణయించిందని, తెలంగాణ జెన్ కో సింగరేణి సంయుక్తంగా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రామగుండం నగరంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. రామగుండంలోని 800 మెగా వాట్ల టీజీ విద్యుత్ ప్లాంట్ స్థలం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందం సందర్శించారు. అనంతరం సెక్టార్ 2 వద్ద 3 కోట్లతో నిర్మించిన నైపుణ్య కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.డి. ఐ.సి క్రింద చేపట్టే పలు అభివృద్ధి పనులకు, సింగరేణి ఆధ్వర్యంలో 5 కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రామగుండం ప్రజల అభీష్టం మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం రామగుండంలో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్




నిర్మిస్తామని డీప్యూటీ సీఎం ప్రకటించారు. సింగరేణి, తెలంగాణ జెన్ కో సంయుక్తంగా ఈ పవర్ ప్లాంట్ నిర్మిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి ఇతర సౌకర్యాల కల్పనకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించి ఎంత తొందరగా ప్రతిపాదనలు పంపితే అంత తొందరగా పవర్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని, పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఆమోదింపజేసుకొని సూత్ర ప్రకటనకు నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 1971 లో ఏర్పాటుచేసిన రామగుండం ఆర్.టి.ఎస్ బీ బ్లాక్ 50 ఏళ్లపాటు ఈ రాష్ట్రానికి దేశానికి సేవలు అందించి సాంకేతిక కారణాలతో మూసి వేయాల్సి వచ్చిందని, ఈ ప్రాజెక్టుతో స్థానిక ప్రజలకు ఉన్న భావోద్వేగాలను గుర్తించి ఇక్కడే పవర్ ప్లాంట్ నిర్మించాలని నిర్ణయించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుంది రామగుండంలో పవర్ ప్లాంట్ నిర్మిస్తామని నాడు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందని, నేడు ఆ హామీ అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 2500 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 10 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం విస్తరింపజేసామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మొత్తం 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బృందం అమెరికా దక్షిణ కొరియా దేశాలలో పర్యటించి రాష్ట్రానికి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొని వచ్చిందని , వీటి ద్వారా స్థానికంగా తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించి దాని ప్రకారం ప్రభుత్వంలోని ఖాళీలను భర్తీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని అన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా సింగరేణి కార్మికులకు కోటి రూపాయలు , కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల భీమా కల్పించామని అన్నారు. ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల కొందరు సామాజిక మాధ్యమాలలో అసత్యాలు ప్రచారం చేయాలని చూస్తున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గతం కంటే విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరిగినప్పటికీ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేశామని అన్నారు. 2031 నాటికి గరిష్టంగా తెలంగాణ ప్రాంతానికి 27 వేల 59 మెగా వాట్లు, 2034-35 నాటికి 31 వేల 809 మెగా వాట్ల పైగా విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని , థర్మల్, సోలార్, హైడల్, పంప్ స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు చేస్తామని, విద్యుత్ సర్ ప్లెస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. పిఎం కుసుమ్ కింద తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇందులో ప్రత్యేకంగా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాబోయే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ జారీ చేశామని, వీటిలో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులు కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో గురుకులాల కోసం మూడు కోట్ల రూపాయల కేటాయిస్తే, నేడు ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రామగుండం స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగా పాలకుర్తి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తామని, సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల అంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని , అవసరమైన చోట అదనపు ట్రాన్స్ ఫార్మర్, సబ్ స్టేషన్, విద్యుత్ పోల్స్ మంజూరు చేస్తామని, ఆర్ &ఆర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పాలకులుగా కాకుండా సేవకులుగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుమాట్లాడుతూ గత 8 నెలల నుంచి రామగుండం అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించారని, ముఖ్యంగా రామగుండం బీ పవర్ హౌస్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం కోసం కృషి చేశారని అన్నారు. రామగుండం లోని స్థానిక ప్రజలకు ఉపాధి అందించాలని ఉద్దేశంతో 8 వేల పై చిలుకు కోట్లతో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఒక నెల రోజుల లోపు 100 మందికి ఉపాధి కల్పించే రూరల్ టెక్నాలజీ సెంటర్ అనే సాఫ్ట్ వేర్ సంస్థను రామగుండంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లిలో సుల్తానాబాద్ వద్ద కూడా రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు 10 ఎకరాల స్థలం గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుంది, అదే సమయంలో ప్రైవేటు ఉపాధి అవకాశాలు మన యువత అందుకునే విధంగా వారికి అవసరమైన శిక్షణ కల్పించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వీటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని , ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గోదావరిఖని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు సింగరేణి ఖాళీ స్థలాన్ని సేకరించి మొదటి సంవత్సరం 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి అందిస్తామని, దీనిని త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. గతంలో దివంగత నేత వైయస్సార్ హయాంలో సింగరేణి ప్రాంతంలో 20 వేల పట్టాలు పంపిణీ చేశామని, మరో 4 ,5 వేల మంది భూముల రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసి రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రామగుండం లోని సింగరేణి కార్మికులు పోషించిన పాత్ర ప్రత్యేకమైందని, అటువంటి రామగుండం ప్రాంతాన్ని గత పాలకులు ఆశించిన మేర అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి పదవికి చోరువతో భారీ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రామగుండం శాసనసభ్యులు కోరిన విధంగా ఈ ప్రాంతానికి త్వరలోనే అదనంగా బస్సులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం ఇప్పటివరకు 2500 కోట్లు ఖర్చు చేసి ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని అన్నారు. అనంతరం 211 మహిళా సంఘాలకు 23 కోట్ల 35 లక్షల 50 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సింగరేణి చైర్మన్ ఎన్. బలరాం, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, ప్రేమ్ సాగర్ రావు, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, సింగరేణి అధికారులు, విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అడ్డగూడూరు పాటిమట్ల రోడ్డుమధ్యలో నేలకూలిన వృక్షం

### సహాయక చర్యలు చేపట్టిన హెడ్ కానిస్టేబుల్ రామ నర్సయ్య



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): హెడ్ కానిస్టేబుల్ రామ నర్సయ్యకు యువకులకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అడ్డగూడూరు మండల కేంద్రం నుండి మంగమ్మగూడెం వెళ్లే రహదారిపై (యేన గుండ్ల)దగ్గర రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షం, గాలికి పెద్ద వృక్షం మొదలుతో సహా కూలిపోయి రోడ్ పై పడటంతో వాహనాలకు వెళ్ళడానికి వీలులేక ప్రయాణికులు ఇబ్బందితో దాదాపు 2గంటలు సమయం అక్కడే నిలిచిపోవడంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీస్ బృందం,మరియు స్థానిక అడ్డగూడూర్ మండల యువకులు కలసి ఆ యొక్క చెట్టును డోజర్ సహాయం తో పూర్తిగా తొలగించి ప్రయాణికులకు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. తదనంతరం హెడ్ కానిస్టేబుల్ రామ నర్సయ్య మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండంతో మండల ప్రజలంతా శిధిలావస్థ స్థలాల్లో ఉండరాదని అలాగే కురుస్తున్న ఇండ్లలో ఉండకూడదని వాటి వలన ప్రమాదాలు ఏ క్షణంలోనయిన జరుగవచ్చునని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రైతులు కూలీలు అవసరం ఉంటేనే తప్పా బయటకు రాకూడదని అవసరం ఉంటే తప్పా దూరం ప్రయాణాలు చేయకూడదు అని ఈ భారీ వర్షాలకు




రోడ్డు మార్గంలో వెళ్ళే వారు చాలా జాగ్రత్తగా వాహనాలు నడుపవలేనని అన్నారు. పిల్లలకు ఆదివారం సెలవు రోజు కావున పిల్లలను వర్షాలకు బయటకు తిరగకుండా తిరిగే చిన్న పిల్లలకు జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది కావున చిన్న పిల్లల తల్లిదండ్రులకు పిల్లలను వర్షాలకు తడవకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రవంలో విద్యార్థి నాయకులు బాలెంల అరవింద్, కానిస్టేబుల్స్ రజినీకాంత్, శ్రీనివాస్, పవన్,విద్యార్థి నాయకులు దప్పు గోపి,రిటైడ్ టీచర్ బైరెడ్డి రాంరెడ్డిగ్రామ కార్యదర్శి నరేష్,,గ్రామస్థులు లిగూడెపు బాబు,, బాలెంల సోమయ్య,ఏడ్ల మల్లయ్య,ఏడ్ల వెంకటయ్య,దప్పు పరమేష్,పయ్యావుల మాత్యగిరి, సాయి, నరేష్,మణిందర్, రాకేష్, రాంబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది లిబాలెంల మల్లయ్య, నాగులాపెల్లి బీరప్ప, బోడ చంద్రయ్య,వివిధ గ్రామ ప్రజలు ఉన్నారు.

## రుతుపవనల నమూనాలు మరియు దాని భవిష్యత్తు అంచనాలు...

### నీటి వనరులు మరియు వ్యవసాయ సమస్యలు " అనే అంశంపై ఒక రోజు సెమినార్




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రంగారెడ్డి యొక్క పదవీ విరమణను పురస్కరించుకుని, "రుతుపవనల నమూనాలు మరియు దాని భవిష్యత్తు అంచనాలు: నీటి వనరులు మరియు వ్యవసాయ సమస్యలు " అనే అంశంపై ఒక రోజు సెమినార్‌ను నిర్వహించారు. డాక్టర్ కులకర్ణి శశికాంత్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, వాతావరణ మార్పుల నమూనాలో విస్తృత పరిశోధకుడు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీ నుండి తన ప్రాజెక్టులో భాగంగా రుతుపవనాల నమూనాల భవిష్యత్తు అంచనా ప్రాముఖ్యత గురుంచి వివరించారు. ఈ సెమినార్‌లో గౌరవనీయులైన డా.కులకర్ణి శశికాంత్ ప్రసంగిస్తూ మాన్‌సూన్ వేరియబిలిటీ యొక్క సంక్లిష్టతలను మరియు కపుల్డ్ మోడల్ ఇంటర్‌కాంపారిజన్ ప్రాజెక్ట్ ఫేజ్ 6 దృశ్యాలలో దాని భవిష్యత్తు అంచనాలను గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, విభాగాధిపతి ప్రొఫెసర్ జగన్నాధ రావు, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

## జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబరు 2 పురస్కరించుకొని సెప్టెంబర్ 1 ఆదివారం పిడుగురాళ్ళ పట్టణంలోని కె కన్వెన్షన్ హాల్ నందు పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నామని,జనసైనికులు, మెగా అభిమానులు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల నియోజవర్గ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని,ప్రతి ఒక్కరూ ఈ మెగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ పిడుగురాళ్ళ మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ మెగా అభిమానులు,పవర్ స్టార్ అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నేడే సిద్ధార్థ అకాడమీ కరాటే టోర్నమెంట్స్ పోటీలు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం" నేడే సిద్ధార్థ అకాడమీ కరాటే టోర్నమెంట్స్ పోటీలు సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరుగుతున్నా సందర్భంగా ముఖ్య అతిథులుగా కియో ఆల్ ఇండియా జాయింట్ జనరల్ సెక్రెటరీ కీర్తన్ కొండ్రు మరియు స్టేట్ ఎస్ కే డి ఎ ప్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఎం. ఎల్. శాస్త్రి మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ . ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ మరియు గిద్దలూరు శాసనసభ్యులు ఎం. అశోక్ రెడ్డి తో పాటు నగర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు హాజరవుతున్నారు ఈ కరాటే పోటీలను విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన

## ప్రశంసాపత్రాలను పంపిణీ చేసిన కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):మన టీడీపీ యాప్ ద్వారా కంటెంట్ ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మర్ గా నిలిచినందుకు అభినందనలు తెలియజేస్తూ చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ లు ప్రశంసా పత్రా లను పంపించగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అందజేశారు. గత ఎన్నికల్లో కూటమి సాధించిన చారిత్రాత్మకమైన విజయంలో సోషల్ మీడియా పాత్ర కీలకం ఇందుకు గాను కృషి చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా కృషి చేయాలని కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి ఆర్సీఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీ లో జోరువర్షంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులుపాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాల

## దృశ్య నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి...



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు మరియు యువకులకు, రైతాంగానికి విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృశ్య ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాల కారణంగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ శనివారం రోజున సోషల్ మీడియా వేదికగా తెలుపడం జరిగింది. నియోజకవర్గ ప్రజలు రైతులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికులు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని రోడ్డు మార్గంలో వెళ్ళే వాహనదారులు చాల నెమ్మదిగా జాగ్రత్త వెళ్ళాలాలని, అవసరం ఉంటే తప్పా బయటకు రాకూడదని అన్నారు. నియోజకవర్గ ప్రజలు శిధిలావస్థలో ఉన్న భవనాల్లో గృహాలలో ఉండకూడదు అని అలాగే కురుస్తున్న ఇండ్లలో కూడా తల దాచుకోవడం చాల ప్రమాదకరం అని సూచించారు.వ్యవసాయ పనులపై బయటకు పశువుల మేత కోసం వెళ్ళే రైతులు బోరు బాయిల వద్ద తెగి పడిన కరెంట్ తీగలతో మనుషులకు మూగ జీవాలకు చాల ప్రమాదం కావున వీలయినంతా కరెంట్ స్తంబాలకు మోటారు బాయి కరెంట్ లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అదేవిధంగా సంబంధిత అధికారులు ముఖ్యంగా ఆయా గ్రామాల్లోని యువకులు ఏదైనా ప్రమాదాలు జరిగే సంకేతాలు వచ్చిన వెంటనే ముందస్తుగా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అందుబాటులో ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రేపు సెలవు దినం కావున చిన్న పిల్లలు వర్షాలకు తడవకుండా చిన్న పిల్లల తల్లిదండ్రులు చూసుకోవాలని అన్నారు.

# అండర్ 14 క్రికెట్ బాలుర జట్టు ఎంపిక..

## బారీ వర్షాలు కారణంగా వాయిదా

ఒంగోలు, (శుభోదయం న్యూస్): సెప్టెంబర్ 1 న జరగవలసిన అండర్ 14 బాలుర ప్రకాశం జిల్లా జట్టు ఎంపిక అతిభారీ వర్షాలు కారణంగా వాయిదా వేయడం జరిగింది. ఈ జట్టు ఎంపిక సంబంధించి కొత్త తేదిని త్వరలో ప్రకటిస్తాము. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆదివారం క్రికెట్ క్రీడాకారులు ఎవరు కూడా వర్షాలు దృష్య రావద్దు అని మనవి. త్వరలో సెలెక్షన్స్ తేది ప్రకటించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కారసాల నాగేశ్వరావు తెలిపారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుంది



టేక్మాల్, (శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు నోడల్ ఆఫీసర్ ను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బ్యాంకులో ఏవైనా తప్పులు ఉంటే నోడల్ అధికారులు సరి చేస్తారని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగే విధంగా గ్రామస్థాయిలో కుటుంబ నిర్ధారణ సర్వే కొనసాగుతుందని ఈనెల ఏడవ తేదీ వరకు ఎడిట్ ఆప్షన్ ఉన్నందున రైతులు తమ రుణమాఫీ విషయంలో నోడల్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై

## అప్రమత్తత అవసరం : వైద్యాధికారి ధర్మరాజు

తనకల్లు, (శుభోదయం న్యూస్): సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని కోక్కంటి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి ధర్మరాజు అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, జలుబు దగ్గు ఉన్న రోగులను గుర్తించి ప్రత్యేక సలహాలు ఇవ్వాలని ఆశా వర్కర్లకు ఆయన సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండి తగు చికిత్సలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ చుట్టూ ఉండే పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆశా వర్కర్లు జ్వరము జలుబు తో బాధపడే వ్యక్తులను గుర్తించి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

# సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొని

## అవగాహన కల్పిస్తున్న తాసిల్దార్ నరేంద్ర కుమార్, ఎస్ఐ శ్రీధర్...



నంబులపూలకుంట, (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో పౌరహక్కుల డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎవరు ఈ హక్కులను భంగం కలిగించరాదని అలాగే కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే త్వరితరగా పరిష్కారం చూపుతామని తెలియజేయగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. 1.ప్రభుత్వ నూతన పాఠశాల కావాలని ప్రభుత్వ భవనం లేక ఆర్డిటి స్కూల్ నందు విద్యాబోధన అందిస్తున్నారని ఆర్ డి టి కి సంబంధించిన మీటింగ్ ఏమైనా కండక్ట్ చేయాలంటే ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. 2. కరెంట్ మెయిన్ వైర్ ఇండ్లపై ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, అలాగే స్ట్రీట్ లైట్లు కూడా లేవని పంచాయతి కార్యదర్శి, సర్పంచ్ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. 3. మరుగుదొడ్లు, లెట్రిన్ గుంతలు లేవని వీటికి ప్రపోజల్ పంపించామని గతంలో ఉపాధి హామీపథకం సిబ్బంది తెలిపారు కానీ ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. 4. ఇల్లు లేని వారికి ఇంటి స్థలము పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వం వారు ఇల్లు నిర్మించాలని కోరారు. ఎమ్మార్వో నరేంద్ర కుమార్, ఎస్సై శ్రీధర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహాలంగా పాలపాటి

## దిన్నె ఆంజనేయస్వామి శ్రావణమాస మహోత్సవం

### నాలుగవ శనివారం భక్తులతో కిటకిటలాడిన పాలపాటి దిన్నే



నల్లచెరువు, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీపాలపాటి దీన్నే ఆంజనేయ స్వామిని శనివారం వేల మంది భక్తులు దర్శించుకున్నారు.శ్రావణమాసం నాలుగోవ శనివారం సందర్భంగా చుట్టుపక్కల మండలాల భక్తులే కాకుండా జిల్లాలు ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు భక్తుల రద్దీ తగ్గకపోవడం విశేషం.ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు.భక్తులు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు. వేల మంది భక్తుల కాలక్షేమం కొరకు చాందిని బండ్లు,కోలాటలు,చెక్కల భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.అధిక మంది తమ కోరికలు నెరవేరిన భక్తులు స్వామి వారికి తలనీలాలు ముడుపులు చెల్లించుకున్నారు.ఆలయ ప్రాణంగంలో మహిళలకు అలంకరణమైన గాజులు,పిల్లలకు ఆట వస్తువులు వంటి దుకాణాలు అధిక సంఖ్యలో ఏర్పరచారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో ఆలయం మొత్తం కిటకిటలాడింది.

# రాష్ట్రంలో ఒక్క రోజు ముందే పెన్షన్ పండుగ

## 87వ వార్డ్ లో పెన్షన్ పంపిణిలో రాష్ట్రా టీడీపీ అధ్యక్షులు

## పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):గాజువాక నియోజకవర్గం.87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి, కణితి చెట్టి బలిజ గ్రామంలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాలమేరకు ఒక్క రోజులోనే పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31వ తారీకున పంపిణీ చేయాలని,గత ప్రభుత్వంలా కాకుండా అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, జనసేన అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కళ్ళేపల్లి శ్రీనివాస్ వర్మ, జాన్ రమేష్, ఇందిరా ప్రియదర్శిని,సూరిబాబు,కళ్యాణ్ చక్రవర్తి, కర్రి కృష్ణ, బొండా మహేష్, బొండా అప్పలనాయుడు, గెద్దాడ రాంబాబు,పోతల కృష్ణ,గెద్దాడ అప్పారావు,గురవయ్య సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు, మహిళలు,కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి పదివేలు ఆర్థిక సహకారం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొన్నవాని పాలెం గ్రామంలో కిడ్నీ ఇబ్బందితో బాధపడుతున్న ఎన్టీఆర్ భరోస కింద ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రత్యేక శ్రద్ధగా బాధితునికి అందజేయాలని సచివాలయ సిబ్బందికి నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. గొన్నవాని పాలెం గ్రామానికి చెందిన పెదిరెడ్ల శ్రీనివాసరావు గత ఎనిమిది నెలల క్రితం రెండు కిడ్నీలు ఫెయిల్ అయి తీవ్ర ఇబ్బందులు పడ్డప్పటికీ గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి సహకారం అందలేదు. రెండు కిడ్నీలు ఫెయిల్ అవడంతో దయాలసిస్ కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పెదిరెడ్ల శ్రీనివాసరావుకి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు జీ.వీ.ఎంసీ 85 వార్డు ఫార్మసిటీ కాలనీ సచివాలయ అడ్మిన్ బి. ఉదయ్ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీ యు. రమేష్ చొరవతో ఈరోజు సచివాలయ సిబ్బంది, ఎం. అరుణ, ఆర్.పి ఏ అశ్విని సమక్షంలో పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి చేతుల మీదుగా పదివేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా అందజేశారు. బాధితుడైన పెదిరెడ్ల శ్రీనివాసరావు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు ఈ పథకం అందజేసినందుకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఎన్డీఏ ప్రభుత్వానికి, చొరవ చూపి త్వరగా అందేటట్లు చేసిన జనసేన నాయకురాలు గొన్న రమాదేవి సచివాలయం ఎడ్మిన్, వెల్ఫేర్ సెక్రెటరీలకు ధన్యవాదాలు తెలియజేసారు.

# బిజెపి సభ్యత్వ నమోదు పై కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఎం నరేష్ అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించి బూతు కన్వీనర్ల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీ సాయంత్రం 5 గం మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు మొట్టమొదటిగా సభ్యత్వం తీసుకున్న తర్వాత సెప్టెంబర్ 3 నుండి దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున మెరుగైన సమాజం కొరకు 8800002024 నెంబర్కు మిస్డ్ కాల్ ఇచ్చి వచ్చిన లింకులు క్లిక్ చేసి ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకొని బిజెపిలో చేరి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బూతు కన్వీనర్లు సురేష్ గోపి, లక్ష్మీనారాయణ, సోము జయచంద్ర, రమేష్ ,సాంబశివ ,భార్గవ మరియు యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో

## పాల్గొన్న టిడిపి నాయకుడు చిన్నికృష్ణ



తనకల్లు, (శుభోదయం న్యూస్ ): తనకల్లు మండలం తవలం గ్రామం బండి వారి పల్లి దగ్గర నల్లగుట్టలో వెలసియుండే శ్రీ అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం శనివారం జరిగింది ఈ



వార్షికోత్సవంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండి చిన్న కృష్ణ పాల్గొన్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# సురేశ్ రైనా అభిమానిని..

## అదే నా విజయ రహస్యం: జాంటీ రోడ్స్



ప్రపంచంలో అత్యుత్తమ ఫీల్డర్‌గా పేరొందిన జాంటీ రోడ్స్ భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా, సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా పై ప్రశంసలు కురిపించాడు.తాను సురేశ్ రైనా కు పెద్ద అభిమానినని పేర్కొన్నాడు. రవీంద్ర జడేజా మైదానంలో ఎక్కడైనా ఫీల్డింగ్ చేయగలడని, అతడు 'కంప్లీట్ ఆల్‌రౌండ్ ఫీల్డర్' అని కితాబిచ్చాడు. భారత క్రికెట్‌లో రవీంద్ర జడేజా, సురేశ్ రైనా బెస్ట్ ఫీల్డర్లని చాలామంది భావిస్తారు. వీరిద్దరూ భారత జట్టుతోపాటు ఐపీఎల్‌లో ఎన్నో మ్యాచ్‌ల్లో తమ ఫీల్డింగ్ విన్యాసాలతో అలరించారు."నేను సురేశ్ రైనాకు పెద్ద అభిమానిని. అతను క్రికెట్ ఆడిన రోజులను ఆస్వాదించాను. ఇప్పుడు రైనా రిటైర్ అయ్యాడు. కొన్నాళ్ల క్రితం భారత్‌లో క్రికెట్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు లేవు. సరైన మైదానం కోసం రైనా వెతుకుతుండేవాడు. ఈ విషయంలో నేను రైనా కంటే చాలా అదృష్టవంతుడిని. మంచి మంచి మైదానాల్లో ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్ ఆడాను. ప్రస్తుతం ప్రపంచంలో జడేజా అత్యుత్తమ ఫీల్డర్ అనుకుంటున్నాను. అతను అంత వేగంగా డైవ్ చేయడు. కానీ, అతను బంతి వైపు చాలా వేగంగా పరుగెత్తుతాడు. బంతిని సరిగ్గా స్టంప్స్‌పైకి విసురుతాడు. బౌండరీ లైన్, సర్కిల్ ఇలా మైదానంలో ఎక్కడైనా ఫీల్డింగ్ చేయగలడు. అతను కంప్లీట్ ఆల్‌రౌండ్ ఫీల్డర్" అని జాంటీ రోడ్స్ వివరించాడు.మంచి ఫీల్డర్‌గా మారడానికి ఎలాంటి మెలకువలు అవసరమో ఈ దక్షిణాఫ్రికా దిగ్గజం తెలిపాడు. "దీనికి చేతులతో సంబంధం లేదు. ఇది వాస్తవానికి కాళ్లకు సంబంధించినది. వేగంగా పరుగెత్తితే సరైన సమయంలో బంతిని అందుకోవచ్చు. క్యాచ్‌లు బాగా పట్టే నైపుణ్యం ఉన్నా వేగంగా పరుగెత్తలేకపోతే ఏం చేయలేరు. ఇది శరీరం వేగంగా కదలడం, టెక్నిక్‌కు సంబంధించినది. ఇప్పుడు నాకు 55 ఏళ్లు. ఇప్పటికీ డైవ్ చేయడానికి ఇబ్బంది లేదు. ల్యాండింగే సమస్య. నేను క్రికెట్ ఆడే రోజుల్లో డైవ్ చేయాలా? వద్దా అనే దాని గురించి ఆలోచించేవాడిని కాదు. అదే నన్ను మైదానంలో విజయవంతం చేసిందని నేను భావిస్తున్నాను" అని జాంటీ రోడ్స్ వెల్లడించాడు

## న్యాయపరమైన చిక్కుల్లో రామ్దేవ్ బాబా




హైదరాబాద్: రామ్దేవ్ బాబా నేతృత్వంలోని ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి మరోసారి న్యాయపరమైన చిక్కుల్లో పడింది. శాకాహారంగా విక్రయించబడుతున్న ఆ కంపెనీకి చెందిన దంత సంరక్షణ ఉత్పత్తి అయిన 'దివ్య మంజన్'లో మాంసాహార పదార్థాలు ఉన్నాయని ఆరోపిస్తూ న్యాయవాది యతిన్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అధికారిక వెబ్?సైట్?లో గ్రీన్? డాట్తో సంస్థ తన ఉత్పత్తిని విక్రయిస్తోందని, ఇది శాకాహారి అని సూచిస్తుందని తెలిపారు. అయితే, లోపల ఉన్న ఇన్గ్రీడియెంట్స్ చూస్తే ఇది విరుద్ధంగా ఉందంటూ పేర్కొన్నారు. ఆ ప్రొడక్ట్లో సముద్రఫెన్ అనే చేపలకు సంబంధించిన మూలాలను వాడినట్టు ఇటీవలే జరిపిన పరిశోధనల్లో వెల్లడైందని తన పిటిషన్లో వివరించారు. అలాంనించారుటప్పుడు 'దివ్య మంజన్'ను శాకాహార ఉత్పత్తిగా ఎలా బ్రాండింగ్ చేస్తారని సదరు పిటిషనర్ ప్రశ్.మతవిశ్వాసాల వల్ల తాను, తన కుటుంబ సభ్యులు శాకాహారం మాత్రమే తింటామని.. 'దివ్య మంజన్'లో చేప మూలాలు ఉన్నాయని తెలిసి చాలా కలత చెందామని పిటిషన్లో ప్రస్తావించారు. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 28కి వాయిదా వేసింది.

## వాష్రూములో రహస్య కెమెరాలు

- ఏపీలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల- బాలికల వసతి గృహంలో కలకలం



అమరావతి : కృష్ణా జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు అర్ధరాత్రి సమయంలో ఆందోళనకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మహిళా కమిషన్ సుమోటోగా కేసు తీసుకుంది. విద్యార్థి సంఘాలు ఉద్యమించాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ ఘటనను తీసుకెళతామని విద్యార్థులు తెలిపారు. పోలీసులు మాత్రం రహస్య కెమెరాలు ఏవీ దొరకలేదని చెప్తున్నారు. గుడివాడ మండలం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు. ఓ విద్యార్థిని సాయంతో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి విజరు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై వారం రోజుల క్రితమే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సాక్ష్యాలు కావాలంటూ చర్యలు తీసుకోకపోవడంతో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము మూడు గంటల వరకూ సెల్ఫోన్ టార్చ్ లైట్లు వేస్తూ వసతి గృహం వద్దే నిరసనకు దిగారు. వర్షంలోనూ ఆందోళన కొనసాగిం చారు. 'ఉరు వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనకు కారణమైన విజరుపై విద్యార్థులు దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు మాట్లాడు తూ, 'వాష్రూమ్లో కెమెరాలు అమర్చి వీడియోలు తీశారు. ఆ వీడియోలను అమ్ముకుంటున్నారు' అని వాపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విజరును విచారించి కేసు నమోదు చేసి అతడి ల్యాప్టాప్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆందో ళన చేస్తున్న విద్యార్థులను అదుపు చేశారు. బాలికల వసతి గృహంలో హిడెన్ కెమెరా గుర్తించార ంటూ 'ఎక్స్' వేదికగా కొందరు విద్యార్థులు పోస్టులు పెట్టారు. విద్యార్థినులకు సంబంధించి దాదాపు 300 వీడియోలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సెప్టెంబర్ మూడో తేదీ వరకూ కళాశాలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది.

విద్యార్థి సంఘాల ఆందోళన

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వసతి గృహంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, విద్యార్థి సంఘాల నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

## పరిమితికి మించి రాష్ట్రాలు రుణాలు తీసుకోవచ్చా..లేదా ?

- ఐదుగురు సభ్యులతో రాజ్యాంగ
- ధర్మాసనం ఏర్పాటుకు సుప్రీంలో కేరళ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితికి మించి రుణాలను తీసుకోవడానికి రాష్ట్రానికి హక్కు వుందా లేదా అని పరిశీలించేందుకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ కేరళ ప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఎదుట కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ ప్రస్తావన చేశారు. కేరళ ప్రభుత్వం తొలుత దాఖలు చేసిన దావా ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్లో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కె.వి.విశ్వనాథ్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు గురించి ప్రస్తావించింది. దాన్ని పరిశీలించేందుకు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అంగీకరించారు. అయితే ఈ ప్రస్తావనతో కొన్ని ప్రాథమిక ప్రశ్నలు తలెత్తాయి. ఆర్థిక వికేంద్రీకరణ అనేది భారత సమాఖ్యవాదంలో ఒక అంశమా, రాష్ట్రాలపై నికర రుణ పరిమితులను విధిస్తూ కేంద్రం నియంత్రణలు తీసుకువచ్చినట్లైతే అది సమాఖ్యవాదం సూత్రాలను ఉల్లంఘిస్తుందా అనే ప్రశ్నలను ఈ ప్రస్తావన లేవనెత్తింది. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ ఆర్థిక ఆంక్షలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ పట్ల భిన్న వైఖరిని ప్రదర్శిస్తున్నాయా లేదా అనేది కూడా పరిశీలించాల్సిందిగా కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. కేంద్రం విధించిన రుణ ఆంక్షలు, ఆర్బీఐ నిర్వహించే పాత్ర, విధులతో ఘర్షణపడుతున్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగ బెంచ్ను కోరింది. తమ రుణ పరిమితులను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నియంత్రిస్తోందంటూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన కేసుపై ఈ వాదనలు సాగుతున్నాయి. ఈ ఆంక్షల వల్ల రాష్ట్రం ఆర్థిక అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ సర్కార్ చెబుతోంది. వేతనాలు చెల్లించలేకపోతున్నామని, పెన్షన్లు ఇవ్వలేకపోతున్నామని, ఇతర ముఖ్య అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నామని తెలిపింది.

## భారీ వర్షం.. విద్యా సంస్థలకు సెలవులపై సీఎస్ కీలక ఆదేశం



హైదరాబాద్: వర్షాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు ఎక్కువగా కురిసే జిల్లాల అధికారులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా సంస్థలకు సెలవుల అంశంలో పరిస్థితిని బట్టి ఆయా జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. డ్యాములు, చెరువులు, కుంటల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద వరద ఉద్రితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు హైదరాబాద్ హెడ్ క్వార్టర్ కి అప్డేట్ చేయాలని సూచించారు. మరో వైపు తెలంగాణకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. రెండు రోజులపాటు ఈ రెడ్ అలర్ట్ ఉంటుందని స్పష్టం చేసింది.

# వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులా..?

- అధికారాలపై డీఎంకే ప్రశ్నలు..
- జేపీసీ రెండో సమావేశంలో ఏం జరిగింది?



న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడంపై డీఎంకే సహా పలు పార్టీలు అభ్యంతరం తెలిపాయి. అలాగే జిల్లా మేజిస్ట్రేట్లకు ఇస్తున్న అధికారాలపై కూడా ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించాయి. వివాదాలపై జిల్లా మేజిస్ట్రేట్లు ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రతిపక్ష ఎంపీలు నిలదీశారు. ఇది 'ప్రయోజనాల సంఘర్షణ'కు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. వక్ఫ్ బిల్లు సవరణ కోసం ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రెండో సమావేశం శుక్రవారం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ అధ్యక్షతన దాదాపు 8 గంటలపాటు కొనసాగింది. ఈ సందర్భం గా ముంబయికి చెందిన ఆల్ ఇండియా సున్నీ జమియతుల్ ఉలమా, ఢిల్లీకి చెందిన ఇండియన్ ముస్లింస్ ఫర్ సివిల్ రైట్స్ (ఐఎంసీఆర్), ఉత్తరప్రదేశ్ సున్నీ వక్ఫ్ బోర్డు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ బోర్డు సభ్యులు తమ అభిప్రాయాలు వినిపించారు. వక్ఫ్ ఆస్తులపై సర్వే చేసి నిర్ణయాలు తీసుకునే తుది అధికారంతో పాటు జిల్లా కలెక్టర్లకు అనేక అధికారాలు ఇస్తున్నారని సంబంధిత వర్గాలు సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది మాత్రమే కాదు, ప్రతి పాదిత సవరణ ఉద్దేశంపై కూడా వాటాదారులు ప్రశ్నలు లేవనెత్తారు. ముస్లిం సంస్థలు చేపట్టిన ఆందోళనలకు ప్రతిపక్షాలు కూడా మద్దతు తెలిపాయి.

విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య వాడీవేడి చర్చ

పీటీఐ సమాచారం ప్రకారం, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజరు సింగ్పై బీజేపీ ఎంపీ దిలీప్ సైకియా చేసిన వ్యాఖ్యలతో విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య తీవ్ర చర్చకు దారితీశాయి. పౌరహక్కుల కోసం భారతీయ ముస్లింలు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ తరపున న్యాయవాది హాజరుకావడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సమయంలో గందరగోళం నెలకొంది.

విపక్ష సభ్యుల వాకౌట్

మహ్మద్ జావేద్ , ఇమ్రాన్ మసూద్ (కాంగ్రెస్ నాయకులు),అరవింద్ సావంత్(శివసేన-యూ బీటీ), సంజరు సింగ్ (ఆప్), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐ ఎంఐఎం,)సహా రెండు వేర్వేరు ప్రకటనల సమయం లో న్యాయవాది హాజరుకావాలనే అంశంపై ప్రతిపక్ష సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఎ రాజా, ఎం మహమ్మద్ అబ్దుల్లా (డీఎంకే) ,మొహిబుల్లా (ఎస్పీ) ఉన్నారు.

విపక్ష సభ్యుల ఆందోళన

వక్ఫ్ చట్టంలో వక్ఫ్ ద్వారా యూజర్ ప్రొవిజ నింగ్ తొలగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్లో యూజర్ ప్రొవిజన్ ప్రకారం వక్ఫ్ నోటిఫై చేసిన లక్షకు పైగా ఆస్తుల యాజమాన్యం అస్థిరంగా మారుతుందని ప్రతిపక్ష సభ్యులు వాదించారు. 'యూజర్ బై వక్ఫ్' అనే సాక్ష్యా ధార నియమాన్ని చట్టబద్ధంగా గుర్తించడం ద్వారా, నిరంతరం వక్ఫుగా ఉపయోగించబడుతున్న చారిత్రక ప్రదేశాలు రక్షించబడతాయని కూడా వివరించారు.

సరైన రక్షణ లేనట్లయితే, అలాంటి మతపరమైన ప్రదేశాలు చివరికి కోర్టులకెక్కుతున్నా యని సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సభ్యులు మేధా కులకర్ణి, అసదుద్దీన్ ఒవైసీల మధ్య వాగ్వాదం కూసీ తొలిడా జరిగింది. జేపీసీ తదుపరి సమావేశం సెప్టెంబర్ 5, 6 తేదీల్లో జరగనుండగా, జేపీ సమావేశం ఆగస్టు 22న జరిగింది.

వక్ఫ్ సవరణ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టారు?

వక్ఫ్ (సవరణ) బిల్లును ఆగస్టు 8న లోక్సభలో ప్రవేశపెట్టారు. చర్చ తర్వాత, ఇది పార్లమెంటు ఉమ్మ డి కమిటీకి పంపబడింది. దీనిలో ప్రభుత్వం ప్రతి పాదిత చట్టం మసీదుల పనితీరులో జోక్యం చేసు కునే ఉద్దేశం లేదని, ప్రతిపక్షాలు ముస్లింలే లక్ష్యంగా చేసుకుని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నాయి.

# జీడీపీ మందగమనమే

- జూన్ త్రైమాసికంలో 6.7 శాతమే
- 15 నెలల కనిష్టానికి పతనం
- వ్యవసాయం డీలా : ఎన్ఎస్ఓ



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మందగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి 6.7 శాతానికి పడిపోయింది. దీంతో 15 నెలల కనిష్టానికి క్షీణించిందని శుక్రవారం స్వయంగా కేంద్ర ప్రభుత్వ గణంకాల మంత్రిత్వ శాఖనే వెల్లడించింది. 2022-23 ఇదే త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇంతక్రితం 2023 మార్చి త్రైమాసికంలో అత్యల్పంగా 6.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఆ తర్వాత ఎక్కువగా పడిపోవడం ఇదే తొలిసారి. ఆర్బీఐ అంచనాలకు మించి జీడీపీ పతనం కావడం ఆర్థిక వ్యవస్థ పట్ల ఆందోళన కలిగిస్తోంది.జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.1 శాతం పెరగొచ్చని ఇటీవలే ఆర్బీఐ అంచనా వేసింది. 2024-25లో స్థూలంగా 7.2 శాతంగా ఉండొచ్చని తెలిపింది. దీనికి భిన్నంగా కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) ఫలితాలను వెల్లడించడం విశేషం. ఒక ఏడాదిలో దేశంలో ఉత్పత్తి అయిన సరకులు, సేవల మొత్తం విలువను జీడీపీగా పేర్కొంటారు. ఇది ఆర్థిక వ్యవస్థ పనితీరును తెలుపుతోంది. జీడీపీ పడిపోతుందంటే దేశంలో ఆర్థిక కార్యకలాపాలు సన్నగిల్లుతున్నాయని అర్థం. ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. గడిచిన క్యూ1లో వ్యవసాయ రంగం వృద్ధి ఏకంగా 2 శాతానికి పడిపోవడం చాలా ఆందోళకర అంశం. ఈ రంగం 2023-24 ఇదే త్రైమాసికంలో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. ఇదే సమయంలో ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనరల్ సర్వీసెస్ రంగాలు 12.6 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన క్యూ1లో 7.1 శాతానికి మందగించాయి. తయారీ రంగంలో మాత్రం 7 శాతం పెరుగుదల ఉంది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సర్వీసెస్ రంగాలు 10.4 శాతం పెరిగాయి. ఈ రంగాలు గతేడాది ఇదే జూన్ త్రైమాసికంలో 3.2 శాతం మాత్రమే వృద్ధిని కలిగి ఉన్నాయి. వాణిజ్యం, హొటళ్లు, రవాణా, కమ్యూనికేషన్స్ అండ్ సర్వీసెస్ విభాగాల వృద్ధి ఏకంగా 5.7 శాతానికి మందగించింది. ఈ రంగం గతేడాది ఏకంగా 9.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.

కీలక రంగాల పడక

దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన ఎనిమిది కీలక రంగాలు డిమాండ్ లేక పడకేశాయి. ప్రస్తుత ఏడాది జులైలో కీలక రంగాల వృద్ధి 6.1 శాతానికి పరిమితమయ్యింది. 2023 ఇదే మాసంలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు 8.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో ఈ రంగాలు 6.1 శాతం మాత్రమే పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 6.6 శాతం వృద్ధిని కనబర్చాయి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఈ రంగాలు ఏకంగా 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత గల రంగాల వృద్ధి పడిపోవడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనుంది.

# మందులపై కానరాని బ్రెయిలీ లిపి

- దృష్టి లోప బాధితుల ఇబ్బందులు చికిత్సలో సమస్యలు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి




న్యూఢిల్లీ :2011లో సేకరించిన జనగణన ప్రకారం దేశంలో 2.28 కోట్ల మంది వివిధ వైకల్యాలతో బాధపడుతున్నారు. వీరిలో 77 లక్షల మందికి దృష్టి లోపం ఉంది. వీరికి అవసరమైన మందుల ఉత్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యం తగ్గిపోతోంది. ముఖ్యంగా మందులపై బ్రెయిలీ లిపితో కూడిన అక్షరాలు లేకపోవడంతో దృష్టి లోపం కలిగిన వారు వైద్య సాయం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అంథులు, దృష్టి లోపం కలిగిన వారు బ్రెయిలీ లిపి సాయంతో చదవగలుగుతారు. మందుల ప్యాకేజీలపై ఆ లిపిని ముద్రించకపోవడంతో సరైన వైద్య చికిత్స పొందడం వారికి సవాలుగా మారింది. దేశంలోని ఔషధ ఉత్పత్తి సంస్థలు ఇప్పటికీ మందులపై బ్రెయిలీ లిపిని ముద్రించడం లేదు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ బిఆర్. అలమేలు కనీసం 40 శాతం దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్నారు. మందులు కొనుగోలు చేయడం, వాటిని వాడడం తనకు చాలా సమస్యగా ఉన్నదని ఆమె వాపోయారు. మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆమె దుకాణం యజమాని చెప్పిన సమాచారం పైనే ఆధారపడాల్సి వస్తోంది. మందుల ప్యాకేజీపై బ్రెయిలీ లిపి లేకపోవడమే దీనికి కారణం.

ప్రత్యామ్నాయం లేదు

ప్రభుత్వ ఉద్యోగి అయిన ధీరూ రాజోసర 2008లో పూర్తిగా కంటి చూపు కోల్పోయారు. ఇతర విషయాలలో చురుకుగానే ఉంటున్నప్పటికీ తన మందుల కోసం ఆయన ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అమెరికా, యూరప్లో మందులపై బ్రెయిలీ లిపి ఉంటుందని, ఇక్కడ అది లేదని ఆయన వాపోయారు. బ్రెయిలీ ప్యాకేజింగ్పై ఔషధ కంపెనీలు పెద్దగా దృష్టి సారించడం లేదని ఫిర్యాదు చేశారు. అత్యవసర సందర్భాలలో సాయం చేసేందుకు పక్కన ఎవరూ ఉండరు. అలాంటప్పుడు సమస్యలు మరీ ఎక్కువగా ఉంటాయి.కోవిడ్ సమయంలో విధించిన లాక్డౌన్ కారణంగా చాలా ఇబ్బందులు పడ్డామని అలమేలు గుర్తు చేసుకున్నారు. మందులపై బ్రెయిలీ ప్యాకేజింగ్ అవసరమని అంటూ దృష్టి దోషంతో బాధపడే వారిలో అనేక మంది ఒంటరిగానే ఉంటారని, సమయానికి మందులు ఇస్తూ సాయం చేసే వారు ఎవరూ ఉండరని ఆవేదనతో చెప్పారు. ఎవరికైనా ఫోన్ చేద్దామని అనుకున్నా అది కూడా కష్టంగానే ఉంటుందని అన్నారు. బ్రెయిలీ లిపికి ప్రత్యామ్నాయమే లేదని ఆమె స్పష్టం చేశారు.

ఎగుమతులకే పరిమితం

కొన్ని కంపెనీలు విదేశాలకు మందులు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రిస్తున్నాయి. ఉదాహరణకు యామిర్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ మందులను ప్యాక్ చేస్తుంది. యూరప్లో మందులపై తప్పనిసరిగా బ్రెయిలీ లిపిని ముద్రించాలి కాబట్టి అక్కడికి పంపే మందులపై ఆ లిపిని ముద్రిస్తుంది. కానీ మన దేశంలో అలాంటి నిబంధనలేవీ లేవు. ముందుగా బ్రెయిలీ ముద్రణాలయాలను నెలకొల్పి, ఆ తర్వాత వాటిని ఔషధ కంపెనీలకు సరఫరా చేయా లని కేంద్రం భావించింది. అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. 1940వ సంవత్సరపు డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం దిగుమతులు, తయారీ, పంపిణీ, విక్రయానికి సంబంధించి నిబంధనలు నిర్దేశించింది. కానీ బ్రెయిలీ లిపి ముద్రణను తప్పనిసరి చేయలేదు.

టెక్నాలజీ సాయంతో%ొ

%జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్న జుహైబ్ ఖాన్ పూర్తి అంథుడు. మందుల ప్యాకేజీలపై బ్రెయిలీ లిపి లేకపోవడంతో టెక్నాలజీని ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన తెలిపారు. టెక్ ఫ్రీడమ్, టెక్ బ్యాక్ వంటి యాప్ను ఉపయోగిస్తూ మందుల పేర్లతో పాటు వాటి తయారీలో వాడిన రసాయనాలను గురించి కూడా తెలుసుకుం టున్నారు. అయితే బ్రెయిలీ ప్యాకేజింగ్కు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయం కాబోదని, మందును స్కానింగ్ చేసి ఆడియో నోట్ను వినడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆయన చెప్పారు. పైగా టెక్నాలజీని ఉపయోగించడం అందరికీ తెలియదని, యాప్ల వాడకంలో ఇబ్బంది పడతాయని తెలిపారు. సిరప్ బాటిల్స్ అన్నీ ఒకేలా ఉంటాయని, అలాంటప్పుడు షాపులోని సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని ఓ హాస్టల్లో ఉంటున్న యువకుడు చెప్పాడు.

న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చినా%ొ

%మందులపై బ్రెయిలీ లిపి ముద్రణకు సంబంధించి సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చినప్పటికీ త%ం డీల% దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కూడా ప్రభుత్వం తరపున న్యాయస్థానానికి తన స్పందనను తెలియజేయలేదు. సీసాలు సహా మందుల ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రించేలా సంబంధిత మంత్రిత్వ శాఖలు చర్యలు చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు న్యాయవాది పీయుష్ కుమార్ కోరారు. ఔషధ తయారీ కంపెనీల్లో తరచుగా తనిఖీలు చేయాలని, నిబంధనలు పాటించని సంస్థలపై జరిమానాలు విధించాలని సూచించారు.